RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:112 THURSDAY ,OCTOBER 01,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :112 గురువారం, అక్టోబర్ 01, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు

# ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి కరీంనగర్ :**మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని అని రేవంత్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. పేదల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కార్యాలయం ఉపయోగపడాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఉద్యోగులే ప్రభుత్వ ప్రతినిధులని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సహాయం కోసం వచ్చిన వాళ్లను మన కుటుంబసభ్యుల్లా చూడాలని కోరారు. కరీంనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. కరీంనగర్ సమీకృత కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని






సీఎం ఆవిష్కరించారు. కరీంనగర్ కలెక్టరేట్ నూతన భవన సముదాయం ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్న సీఎం, ఇంకా సమస్యలున్నాయని ప్రజలకు సేవలందిస్తూనే సమస్యలు పరిష్కరించుకోవాలని ఉద్యోగులను ఆదేశించారు. 10.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులే 4 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నారని, మూడు శాతం ఉద్యోగులు **మిగతా2లో**



# కురవని వానలు, నిండని జలాశయాలు

**ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించాయి.**

**రాష్ట్రంలో కేవలం 601.8 మి.మీ. మాత్రమే వర్షాలు కురిశాయి.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రత్యేక కథనం:** రాష్ట్రంలో ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు నిరాశనే మిగిల్చాయి. ఈ ఏడాది ఆలస్యంగా జూన్? పదో తేదీ తర్వాత రాష్ట్రంలోకి ప్రవేశించాయి. కానీ ఎల్‌నినో ప్రభావంతో మేఘాలు తేలిపోయాయి. తెలంగాణలో సాధారణ వర్షపాతం 728.3 మి.మీ. కాగా కేవలం 601.8 మి.మీ. మాత్రమే కురిసింది. దీంతో సుమారు 17% లోటు వర్షపాతం నమోదైంది. కీలకమైన జూన్, జులై నెలల్లో వానలు పూర్తిగా మొహం చాటేశాయి. లోటు వర్షపాతం కారణంగా గోదావరి, కృష్ణా బేసిన్?లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి. తర్వాత ఆగస్టు, సెప్టెంబరులో కొంత ఫర్వాలేదు అనిపించినప్పటికీ వానకు, వానకు మధ్య అంతరాయం పెరగడంతో కురిసిన చినుకులు పంట అవసరాలకు మిగలకుండా పోయాయి. **మిగతా2లో**



## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

## ప్రధానాంశం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సహా, పాలిటెక్నిక్‌లు, రాజీవ్ యువవికాసం, మెట్రో ప్రాజెక్టు అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం.తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం(అక్టోబర్ 1న) సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏల మంజూరుతో పాటు మరికొన్ని కీలక అంశాలపై కేబినెట్ నిర్ణయం **మిగతా2లో**

# సిరిసిల్లలో పద్మశాలికే టికెట్..



**గెలిపిస్తే మంత్రి పదవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**శాసనమండలికి పద్మశాలి బిడ్డను పంపుతాం**

రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గంలో పద్మశాలి వర్గానికి చెందిన అభ్యర్థికే కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తామని, ఆ పద్మశాలి బిడ్డను గెలిపించుకుంటే ఢిల్లీ అధిష్ఠానాన్ని ఒప్పించి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## సిరిసిల్లలో రూ.340 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



## నేత బజార్‌తో పాటు పలు సంక్షేమ, మౌలిక వసతుల పనులకు శ్రీకారం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి వేములవాడ:**రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.340 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సిరిసిల్ల ప్రజలు ఎంతో కాలంగా ఆకాంక్షిస్తున్న నేత బజార్ నిర్మాణంతో పాటు పలు కీలక మౌలిక వసతుల కల్పన **2లో**

## EVMలు వద్దు- బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఓటింగ్ జరపాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**ప్రజాస్వామ్య హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు భారత పార్టీలన్నీ ఏకతాటిపై నిలబడాలని ఖర్గే పిలుపు- ఇండియా బ్లాక్ సమావేశంలో ఖర్గే వ్యాఖ్యలు భారత ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇకపై దేశంలో ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరపాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) **మిగతా2లో**




# పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

**తెలుగు గడ్డపై పుట్టిన పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు విస్తరించకూడదన్న కేటీఆర్**

**నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే షారుఖ్ అవుతానా? అని ప్రశ్న**

**తదుపరి సీఎం కేసీఆర్ అని ధీమా**

**తెలంగాణ పత్రిక :**పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన **మిగతా2లో**



# మోదీ-ట్రంప్ ఫోన్ కాల్

**•వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు •వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ •ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి •ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ •సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం**

**తెలంగాణ పత్రిక :**ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ,



ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ **2లో**



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

## కాంగ్రెస్ అభ్యర్థులుగా సర్వోత్తమ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డిలను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ప్రకటనను విడుదల చేశారు. తెలంగాణలో **2లో**

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్


# సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే

10.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులే 4 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నారని, మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని అని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లేనని స్పష్టం చేశారు. సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయట్లేదంటారని, ప్రజలకు ఎన్ని చట్టాలు చేసినా నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులేనని వెల్లడించారు. "అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల కేంద్ర నిధులు సాధించుకున్నాం. కేంద్రం సహకరిస్తే అభినందించడానికి సీఎంగా నాకు శషభిషలు లేవు. ఎన్నికలు వచ్చినప్పుడే మాకు రాజకీయాలు అప్పుడే ప్రత్యర్థులం. మిగతా సమయాల్లో రాష్ట్రం, కేంద్రం సహకరించుకునే ధోరణి ఉండాలి. కేంద్రం, రాష్ట్ర సంబంధాల మెరుగుకు నిరంతరం ప్రయత్నం చేస్తాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించి ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వాలి. వందల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించినా కేంద్రం అనుమతులు ఇవ్వకపోతే నిష్ఫలం. సమస్యల పరిష్కారానికి కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లాల్సిందే. ఆరు నెలల్లో 170 ఎకరాల కంటోన్మెంట్ రోడ్‌లో కేంద్రం అనుమతి ఇచ్చింది. బేగంపేట రన్‌వే కింద నుంచి టన్నెల్ ద్వారా రోడ్డు మంజూరు చేశారు. ఏడాదిలోపు ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తుంది" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన లో కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, పొంగులేటి, తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్?, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లు హాజరయ్యారు.

# కురవని వానలు, నిండని జలాశయాలు

రాష్ట్రంలో ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు నిరాశనే మిగిల్చాయి. ఈ ఏడాది ఆలస్యంగా జూన్? పదో తేదీ తర్వాత రాష్ట్రంలోకి ప్రవేశించాయి. కానీ ఎల్‌నినో ప్రభావంతో మేఘాలు తేలిపోయాయి. తెలంగాణలో సాధారణ వర్షపాతం 728.3 మి.మీ. కాగా కేవలం 601.8 మి.మీ. మాత్రమే కురిసింది. దీంతో సుమారు 17% లోటు వర్షపాతం నమోదైంది. కీలకమైన జూన్, జులై నెలల్లో వానలు పూర్తిగా మొహం చాటేశాయి. లోటు వర్షపాతం కారణంగా గోదావరి, కృష్ణా బేసిన్?లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి. తర్వాత ఆగస్టు, సెప్టెంబరులో కొంత ఫర్వాలేదు అనిపించినప్పటికీ వానకు, వానకు మధ్య అంతరాయం పెరగడంతో కురిసిన చినుకులు పంట అవసరాలకు మిగలకుండా పోయాయి. చెరువులపై ఆధారపడి చేస్తున్న సాగు భూములు పూర్తిగా నిలిచిపోయాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు నిండకపోవడంతో ఈ సంవత్సరం సాగునీటి విడుదల చేయలేదు.

**పంట సాగులో జాప్యం**

ఈ సంవత్సరం వానలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య అంతరాల కారణంగా పంట సాగులో రైతులు భిన్నమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. తెలంగాణలోని అనేక జిల్లాల్లోని రైతులు నారు పోసి సుమారు నెలకు పైగా వేచి చూశారు. కొన్నిచోట్ల రెండు, మూడుసార్లు నార్లు పోసుకున్నారు. అనేక మందికి ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే ఆరుతడి పంటలు సాగు చేసుకున్న రైతులు మాత్రం కొంతమేర ఒడ్డున పడ్డారు.

**రాష్ట్రంలో జలాశయాల పరిస్థితి ఇలా**

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గోదావరి, కృష్ణ బేసిన్లలోని ప్రాజెక్టులు అరకొరగా నిండాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని చెరువులు, జలాశయాల నిల్వ సామర్థ్యం 1059.3 టీఎంసీలు కాగా ప్రస్తుతం 532.91 టీఎంసీలు అంటే 49.46% మాత్రమే ఉన్నాయని స్పష్టమవుతోంది. మరోవైపు చెరువులు వట్టిపోయాయి. రాష్ట్రంలోని మొత్తం చెరువుల సామర్థ్యం 253.8 టీఎంసీలు కాగా నిల్వ సామర్థ్యానికి 94.3 టీఎంసీలు (37.16%) మాత్రమే నిల్వలున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని 6,477 చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. 6,467 చెరువుల్లో 0% నుంచి 25% వరకు నీరుండగా, 4733 చెరువుల్లో కేవలం 25 నుంచి 50 మేర నీరుంది.వర్షం కురిసింది కేవలం 61 రోజులే వర్షాకాలంలో జూన్ నుంచి సెప్టెంబరు 29 వరకు 121 రోజుల్లో రాష్ట్రంలో సగటున వర్షం కురిసింది కేవలం 61 రోజులే. అయితే తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 18 జిల్లాలలో తీవ్రమైన లోటు వర్షపాతం నమోదైంది. అతి తక్కువగా జోగులాంబ గద్వాల జిల్లాలో 22 రోజులు మాత్రమే వర్షాలు కురిశాయి. ఇక్కడ 40% లోటు నమోదైంది.

రాష్ట్రంలోని 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 327 మండలాల్లో డ్రైస్పెల్స్ వానకు, వానకు మధ్య అంతరాన్ని డ్రైస్పెల్ అంటారు. కనిష్ఠంగా మూడు నుంచి నాలుగు వారాల పాటు వర్షపాతం నమోదు కాకపోతే ఒక డ్రైస్పెల్‌గా చెప్పవచ్చు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాలకు 16 డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. పది ప్రాంతాల్లో ఒక్కో డ్రైస్పెల్? నమోదైంది. ఆరు మండలాల్లో రెండేసి నమోదయ్యాయి. ఈ తరహాలోనే ఖమ్మంలో 21 మండలాలకు 17 మండలాల్లో, ఆదిలాబాద్‌లో 21 మండలాలకు 16 , వనపర్తిలో 15 మండలాలకు 11, నారాయణపేటలో 13 మండలాలకు 10 మండలాల్లో డ్రైస్పెల్స్ నమోదయ్యాయి. అయితే అత్యధికంగా వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్?నగర్? జిల్లాల్లో ఒక్కొక్క మండలంలో నాలుగు చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి. నల్గొండలోని 3 మండలాల్లో, వికారాబాద్?, సూర్యాపేట జిల్లాలో రెండేసి మండలాల్లో అత్యధికంగా 3 చొప్పున డ్రైస్పెల్స్? నమోదయ్యాయి

**వర్షపాతం మి.మీ.లలో**

| నెల | కురవాల్సింది | కురిసింది | లోటు శాతం |
| --- | --- | --- | --- |
| జూన్ | 130.3 | 115.3 | -12 |
| జులై | 227.4 | 224 | -1 |
| ఆగస్టు | 215.8 | 134.5 | -38 |
| సెప్టెంబరు | 160.8 | 141.7 | -13 |

# EVMలు వద్దు- బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఓటింగ్ జరపాలి

ప్రజాస్వామ్య హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు భారత పార్టీలన్నీ ఏకతాటిపై నిలబడాలని ఖర్గే పిలుపు- ఇండియా బ్లాక్? సమావేశంలో ఖర్గే వ్యాఖ్యలు భారత ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇకపై దేశంలో ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్? పేపర్ల ద్వారా ఓటింగ్? జరపాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో 13.3 కోట్ల మంది ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం దిగ్భ్రాంతికరమని, ప్రజాస్వామ్యంలో పాలుపంచుకునే వారి శక్తిని లాక్కోవడం దారుణమని వ్యాఖ్యానించారు. పౌరుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు భారత పార్టీలన్నీ ఏకతాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒక విలువ' అనే సూత్రం బలహీనపడకుండా కాపాడుకోవాలని సూచించారు. అలాగే, భవిష్యత్ ఎన్నికల కోసం ఎస్ఐఆర్??కు ముందున్న ఓటర్ల జాబితాను ఉపయోగించాలని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం జరిగిన ఇండియా బ్లాక్? సమావేశంలో ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు."ఎస్?ఐఆర్? జాబితాకు సంబంధించి కమిషన్?లోని ఇద్దరు సభ్యులు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు! ఇది భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిజాయతీపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. కాబట్టి ఆయన్ను పదవి నుంచి తొలగించాలి. లేదా ఆయనే స్వయంగా తన పదవికి రాజీనామా చేసి, ఓటర్ల జాబితాలో జోక్యం చేసుకుంటున్న శక్తులకు వ్యతిరేకంగా అప్రూవర్‌గా మారాలి. దీంతో పాటు ఎస్?ఐఆర్ ప్రక్రియలో, ఓటరు చేర్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించి పూర్తి పారదర్శకత ఉండాలి. అర్హతగల ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు, సరైన నోటీసు, అందుకు గల కారణాలు తెలపాలి. అలాగే అప్పీల్ చేసుకునేందుకు సమర్థవంతమైన యంత్రాంగం ఉండాలి. పరిపాలనా లోపాలు, ఇతర కారణాల వల్ల అర్హులైన ఓటర్లు ఓటు హక్కును కోల్పోకుండా రక్షణ కల్పించాలి." ం- మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఎస్?ఐఆర్? జాబితాకు సంబంధించి తమకు తెలియకుండా సీఈసీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇటీవల ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వివాదం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్?ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్?లు వినిపించాయి. కానీ ఈసీ మాత్రం కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు, సూచనలు ఉండటం సంస్థాగత చర్చల్లో సాధారణమేనని పేర్కొంది. తన ఉత్తర్వులన్నీ చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపింది.

# నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం ప్రధానాంశం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సహా, పాలిటెక్నిక్?లు, రాజీవ్ యువవికాసం, మెట్రో ప్రాజెక్టు అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం.తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం(అక్టోబర్ 1న) సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏల మంజూరుతో పాటు మరికొన్ని కీలక అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది.కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉద్యోగులు, పెన్షనర్లకు మొదటి డీఏ 3.64 శాతం, రెండో డీఏ 2.74 శాతం మంజూరు చేసేందుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది. డిసెంబరు నెలలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై కేబినెట్ చర్చించనున్నట్టు తెలుస్తోంది. ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం విధివిధానాలపై చర్చించే అవకాశం ఉంది. కుటుంబ యజమాని మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా ఇచ్చే ఈ పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం**

పాలిటెక్నిక్?లను స్కిల్ ?యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముం ది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది.

**కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమ య్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్‌లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

# పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ అభ్యర్థులుగా సర్వోత్తమ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానం నుంచి సామ రామ్మోహన్‌రెడ్డిలను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ప్రకటనను విడుదల చేశారు

తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానం నుంచి సామ రామ్మోహన్‌రెడ్డిలను రంగంలోకి దింపాలని నిర్ణయించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో వీరిద్దరినీ ఎంపిక చేసినట్లు పార్టీ జనరల్? సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మంగళవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**ఏఐసీసీ పెద్దలను సీఎం కలిసిన తర్వాతే**

ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన సామ రామ్మోహ న్‌రెడ్డి గతంలో తెలంగాణ కాంగ్రెస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ విభాగం ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రసార మాధ్యమాలు నిర్వహించే వివిధ చర్చా కార్యక్ర మాల్లో పాల్గొంటూ పార్టీ, ప్రభుత్వ విధానాలను బలంగా తీసుకెళ్లే ప్రయ త్నాలు చేస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి దామోదర్ రాజనర్సింహల నేతృత్వంలోని కమిటీ సిఫార్సుల ఆధారంగా అధిష్ఠా నం వీరిని ఎంపిక చేసింది. ఈ ఇద్దరు నేతలతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంగ ళవారం దిల్లీలో ఏఐసీసీ పెద్దలను కలిసిన తర్వాతే ఈ పేర్లను ఖరారు చేశారు

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్

ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది.

## సిరిసిల్లలో పద్మశాలికే టికెట్..

రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గంలో పద్మశాలి వర్గానికి చెందిన అభ్యర్థికే కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తామని, ఆ పద్మశాలి బిడ్డను గెలిపించుకుంటే ఢిల్లీ అధిష్ఠానాన్ని ఒప్పించి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతేకాకుండా రాబోయే శాసనమండలి ఎన్నికల్లోనూ ఒక పద్మశాలి బిడ్డను శాసనమండలికి పంపిస్తామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం రూ.345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. జూనియర్ కళాశాల మైదానంలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ జి.మహేష్ బాబాసాహెబ్ సీఎంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సిరిసిల్ల ధైర్యం, దైవం కలగలసిన నేల అని, నిజాం రజాకార్లపై పోరాడిన వీరుల వారసులని కొనియాడారు. గత పాలనలో సిరిసిల్ల ఉరిసిల్లగా మారిందని, పదేళ్లలో కేటీఆర్ అనేకసార్లు గెలిచినా చేనేత కార్మికుల ఆత్మహత్యలు, గల్ఫ్ వలసలను అరికట్టలేకపోయారని విమర్శించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పాలసీ రూపొందించామని, విదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించడంతో పాటు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో నేత కార్మికుల కోసం రూ.1,741 కోట్లు ఖర్చు చేశామని, రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి రూ.1,700 కోట్ల నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. బతుకమ్మ చీరల పాత బకాయిలు రూ.350 కోట్లు చెల్లించామని, ప్రస్తుతం పేదలకు సన్నబియ్యం పంపిణీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. సభలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రసంగించారు. నేరెళ్ల బాధితులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు పెద్దూరులో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో రూ.340 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.340 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సిరిసిల్ల ప్రజలు ఎంతో కాలంగా ఆకాంక్షిస్తున్న నేత బజార్ నిర్మాణంతో పాటు పలు కీలక మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ప్రారంభించిన మరియు శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనుల వివరాలు:

సిరిసిల్ల, వేములవాడలలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం. సిరిసిల్ల, కోనరావుపేట మండలాల్లో తెలంగాణ పబ్లిక్ పాఠశాలల నిర్మాణ పనులు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధిలో భాగంగా రూ.99.40 కోట్ల అంచనా వ్యయంతో వివిధ పనుల నిర్వహణ. పరిపాలనా సౌలభ్యం కోసం సిరిసిల్ల, వేములవాడలలో రెండు ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగి మండలాల్లో నాలుగు తహసీల్దార్ కార్యాలయ భవనాలు, వేములవాడలో నూతన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణాలు. వ్యవసాయ ఉత్పత్తుల భద్రత కోసం రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ధాన్యం గోదాములు మరియు అనుబంధ యూనిట్ల నిర్మాణం. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వేములవాడలో నూతన మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల నిర్మాణం. వీటితో పాటు సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని పెద్దూరు వద్ద నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

# మట్టిని మింగేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు

-కరిగిపోతున్న నవాబుపేట శివారు గుట్ట...
-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్, 30



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబ్ పేట శివారులోని గుట్ట గ్రీన్ ఫీల్డ్ హైవే పేరట అనుమతులు తీసుకున్నామని చెప్పేసి తీసుకున్నది గోరంత తీసేది కొండంత ఆయన స్థానిక తహసిల్దార్ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే స్థానిక తహసీల్దారును సస్పెండ్ చేయాలని డిమాండ్ 40 ఎకరాల వెడల్పుతో గుట్ట చుట్టూ తవ్వుతూ అక్రమంగా మొరాన్ని తీస్తూ గుట్టను లూటీ చేస్తున్న పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్ జిల్లా మైనింగ్ అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో సహజ వనరులైన ఇసుక గుట్టలు మొత్తం అంతమైపోతా ఉన్నాయి ఇది మాటల ప్రభుత్వము చేతల ప్రభుత్వం కాదు అధికారులకు వత్తాసు పలుకుతూ కార్పొరేట్ వ్యవస్థ వత్తాసు పలుకుతూ ఈరోజు సహజ వనరులను లూటీ చేస్తా ఉన్నారు ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వలన ఏ చిన్న సన్న కారు రైతుకు ఉపయోగం ఏ నిరుపేద ప్రజలకు ఉపయోగం లేదు కానీ ఎక్కడునుండో వచ్చి ఇక్కడ ఉన్నటువంటి సహజ వనరులు లూటీ చేస్తున్నా పట్టించకపోవడం అనేది దుర్మార్గమైన చర్య అని చెప్పేసి అంటున్నాం 1956 వరకు ఈ భూమి అసైన్మెంట్ భూమి కానీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా పట్టా భూమి అయింది అయినప్పటికీ గుట్టను మట్టి తీయాలంటే కొంతమేరకు మాత్రమే పర్మిషన్ ఉంటుంది కానీ గుట్టే కాలి చేసే పర్మిషన్ ఎవరు ఇయ్యారు కానిస్తున్నారు ఇది ఎవరి తప్పిదము తెలుసుకోవాలని డిమాండ్. ఈరోజు ఆ గుట్ట ప్రాంతాన్ని సిపిఐ ఎంఎల్ఏ లిబరేషన్ జిల్లా కమిటీ వైపు నుంచి సందర్శించడం జరిగింది . తక్షణమే మట్టి తవ్వకాలను ఆపాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంబాల అశ్వద్ధామ, సంగీ రాజు,అంజయ్య, అనిల్,పాల్గొన్నారు

# సిరిసిల్ల చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి సభ: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు







-సిరిసిల్లలో సిఎం సభకు వేములవాడ నుంచి భారీగా తరలిన ట్రాక్టర్ల ర్యాలీ
-రేవంత్ రెడ్డి బహిరంగ సభ మద్దతుగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన పుల్కం రాజు
-ఉపాధికి అండగా నిలిచిన ప్రభుత్వానికి మద్దతుగా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు
-రాజన్న సిరిసిల్ల సభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేస్తాం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జోరందుకున్న వేములవాడ అభివృద్ధి పనులు
-వేములవాడలో 500 ఇందిరమ్మ ఇళ్లు పూర్తి దశకు.. పేదల అభ్యున్నతే ఆది శ్రీనివాస్ లక్ష్యం
-ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి ఉత్సాహపరిచిన చైర్మన్ పుల్కం రాజు కాంగ్రెస్ నేతలు
-వేములవాడ, సెప్టెంబర్,30, తెలంగాణ పత్రిక.

వేములవాడ, సెప్టెంబర్,30, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో బుధవారం ట్రాక్టర్ల భారీ ర్యాలీని జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులతో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ శ్రేణులు విశేష సంఖ్యలో స్వచ్ఛందంగా ఈ సభకు తరలివెళ్తున్నారని ఆయన తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలంతా ఏకమై సభను చారిత్రాత్మక విజయవంతం చేసేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ పట్టణ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సరిపల్లి కార్తీక్ సమక్షంలో, యూనియన్ కార్యవర్గ సభ్యులు, యజమానులు మరియు డ్రైవర్లు అందరూ కలిసి దాదాపు 100 ట్రాక్టర్లతో ర్యాలీగా బయలుదేరడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. చరిత్రలోనే నిలిచిపోయేలా ఒకేసారి ఇన్ని ట్రాక్టర్లతో సభకు మద్దతు తెలపడం గొప్ప విషయమని, సిఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయడంలో ర్యాలీ జరపడం ప్రశంసనీయమని తెలిపారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సబ్బండ వర్గాలు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా వేములవాడ పట్టణానికి దాదాపు 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణాలు వేగంగా పూర్తి దశకు తీసుకురావడం పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇసుక నిర్వహణకు ఉచిత అనుమతులు ఇవ్వడం మరియు ఇతర అభివృద్ధి పనుల ద్వారా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు మరియు కార్మికులకు నిరంతరం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. తమ వృత్తికి, జీవనోపాధికి అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు తెలపడానికే ట్రాక్టర్ యజమానులంతా ఏకమై ఈ భారీ ర్యాలీని తలపెట్టినట్లు వారు వెల్లడించారు. శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని, రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలన్నీ క్రమంగా పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వేములవాడ ప్రజలు, అభిమానులు సభకు తరలివస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ట్రాక్టర్ యూనియన్ నాయకులు, యజమానులు మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి సమష్టి కృషి







-పలు అంశాలపై తీర్మానం
-ఫ్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అధ్యక్షతనలో సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్క ప్రస్తుత ఆర్థిక పరిస్థితి సభ్యులకు అందిస్తున్న రుణ సదుపాయాలు రుణాల వసూళ్లు సంఘం ఆదాయ వ్యయాలు భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్పై సమావేశంలో చర్చించి సంఘం ఆర్థిక ప్రగతికి అనుగుణంగా ఆదాయ వ్యయాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాల్సిన అవసరాన్ని సభ్యులకు వివరించారు. అలాగే 01-04-2026 నుండి 25-09-2026 వరకు సంఘంలో జరిగిన జమ ఖర్చుల వివరాలను సభ్యుల సమక్షంలో పరిశీలించి వాటిపై చర్చించడం జరిగిందని తెలిపారు.

**వాయిదా మీరిన రుణాల వసూళ్లపై నిర్ణయం:**

సంఘం ద్వారా సభ్యులకు గతంలో మంజూరు చేసిన రుణాలకు సంబంధించి వాయిదాలు సకాలంలో చెల్లించని బకాయిలను వసూలు చేయడంపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. సంఘ ఆర్థిక పరిపుష్టికి రుణాల సకాలంలో వసూళ్లు ఎంతో ముఖ్యమని సభ్యులు అభిప్రాయపడ్డారు. వాయిదా మీరిన రుణాలను సంబంధిత సభ్యులు నిర్ణీత గడువులోగా చెల్లించేలా చర్యలు చేపట్టడంతో పాటు బకాయిలు చెల్లించకుండ నిర్లక్ష్యం చేసే వారి విషయంలో సంఘ నిబంధనల ప్రకారం చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంఘ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారి ఆర్థిక అవసరాలకు ఉపయోగపడే విధంగా సంఘం ద్వారా 12 మంది సభ్యులకు మొత్తం రూ.10,99,000/- (రూపాయలు పది లక్షల తొంభై తొమ్మిది వేల మాత్రమే) స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. సంఘ సభ్యులకు అవసరమైన సమయంలో సహకారం అందిస్తూ సహకార స్ఫూర్తితో సభ్యుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే విధంగా సంఘం కార్యకలాపాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.

**సంఘ అభివృద్ధిపై చర్చ:**

సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం సభ్యులకు అందుబాటులో ఉన్న సేవలను మెరుగు పరచడం రుణాల వసూళ్లను వేగవంతం చేయడం సంఘ ఆర్థిక క్రమశిక్షణను పాటించడం వంటి అంశాలపై కూడా సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సంఘం ద్వారా అందుతున్న సేవలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తీసుకున్న రుణాలను నిర్ణీత గడువులోగా చెల్లించి సంఘ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని సమావేశంలో సూచించారు. ఈ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో సంఘ పర్సన్ ఇంచార్జిలు అల్లాల రమేష్ రావు బేతి రాజవ్వ లక్ష్మిరెడ్డి ముప్పారపు దేవమ్మ నీలం లక్ష్మినర్సయ్య తోట గంగరాజం కొక్కుల శంకరయ్య సంఘ కార్యదర్శి గాజెంగి వేణు సంఘ సిబ్బంది బోయిని రాజేష్ అది మల్లేశం కొక్కుల నవీన్ ఇట్టే సుమన్ పోతుగంటి అజయ్ నారాయణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు చల చీమల చంద్రయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు ఇట్టి విషయాన్ని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ రంగయ్య కుమారుడు మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు కాంగ్రెస్ పార్టీకి రంగయ్య తన జీవితాన్ని అర్పించాడని వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఏఎంసి డైరెక్టర్ అజీమ్ మీసేవ మల్లేష్ పోతుగంటి గణేష్ బోలా యాదగిరి యాదయ్య పురుషోత్తం పోతుగంటి సురేష్ కట్టుక వెంకటయ్య కిరణ్ పేరమండ్ల శ్రీశైలం జూలపల్లి ఆంజనేయులు సుదర్శన్ పెరమండ్ల భాస్కర్ పోతుగంటి కృష్ణ శీను శేఖర్ శీను సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం ఇంటి నిర్మాణానికి అండగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రాజమౌ నీ శేఖర్ నీరు పేద కుటుంబానికి చెందినవారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతాబ్ది టౌన్షిప్ అధినేత లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఇంటి నిర్మాణం కొనసాగించేందుకు అవసరమైన సిమెంటును అందజేసి అండగా నిలిచారు ఆపద సమయంలో తమ కుటుంబానికి సహాయం అందించి సొంతింటి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు తోడ్పాటు అందించిన కాసు శ్రీనివాస్ రెడ్డి గారికి రాజమౌని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నిరుపేద కుటుంబాలకు అవసరమైన సమయంలో తన వంతు సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న కాసు శ్రీనివాస్ రెడ్డి గారి సేవలను అభినందించారు.

# డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో 16 లక్షల పనులపై విచారణ చేయాలి

-మంత్రి పర్యటనకు ముందు హడావుడిగా పనులు చేశారన్న ఆరోపణలు.
-ప్రజాధనం దుర్వినియోగం జరిగిందా? సమగ్ర విచారణకు డిమాండ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 30



జగిత్యాల పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మంత్రి పర్యటనకు ముందు ఆగస్టు 19, 20 తేదీల్లో హడావుడిగా చేపట్టిన పనులకు సుమారు రూ.16 లక్షలు ఖర్చు చేసినట్లు చూపడంపై సమగ్ర విచారణ జరిపించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు అందింది. కాలనీలో 4,520 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించగా, సుమారు 4,320 ఇళ్లను లబ్ధిదారులకు అందించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కాలనీలో ఇప్పటికీ సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుధ్యం, బస్సు సౌకర్యం, పాఠశాల, పోలీస్ స్టేషన్, స్మశానవాటిక వంటి కనీస సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని ఆరోపించారు. డంపింగ్ యార్డులో చెత్తను దహనం చేయడం వల్ల పొగ, కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఖాళీ స్థలాల్లో చెట్ల పొదలు పెరగడంతో విషపురుగుల భయం నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్న అధికారులు, మంత్రి పర్యటన నేపథ్యంలో మాత్రం రెండు రోజుల్లో పెద్ద మొత్తంలో పనులు చేపట్టడం అనుమానాలకు తావిస్తోందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. కౌన్సిల్ ఆమోదం, సంబంధిత అనుమతులు, పనుల అంచనాలు, బిల్లుల చెల్లింపులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. 16 లక్షల ప్రజాధనం ఖర్చుపై వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హనుమండ్ల జయశ్రీ డిమాండ్ చేశారు.

# భద్రాద్రి కొత్తగూడెం: దమ్మపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

-ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 30




దమ్మపేట మండలం గట్టుగూడెం గ్రామం వద్ద ప్రధాని రహదారిపై రెండు బైకులు ఢీకొనడంతో తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిన్నగొల్లగూడెం గ్రామానికి చెందిన మంగళగిరి శ్రీను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరొకరిని 108 అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.౹

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):




కోరుట్ల మండలం సంగెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ ప్రాభించారు. గ్రామంలోని 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 20 లక్షల వ్యయంతో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ ఎంపీడీవో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు మహిళ సంఘాల సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన 108 టెక్నీషియన్‌కు సహోద్యోగుల ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 30:



ములుగు జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ సేవలో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు కి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి కాలు విరిగింది. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా మేనేజర్‌తో పాటు ఆయనతో కలిసి పనిచేస్తున్న సహోద్యోగులు మానవత్వాన్ని చాటుతూ ఆర్థిక సహాయం అందించారు. ఆపద సమయంలో బాధిత ఉద్యోగికి అండగా నిలిచి, చికిత్స ఖర్చులకు తమ వంతు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా సహోద్యోగులు మాట్లాడుతూ, తమ సహచరుడు త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. జిల్లా మేనేజర్ రాజు కుమార్ ఉద్యోగికి ధైర్యం చెప్పగా సహోద్యోగుల ఈ సహాయ చర్యను పలువురు అభినందిస్తూ, ఆపదలో ఒకరికొకరు అండగా నిలవడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

-మండల వ్యవసాయ అధికారి పి పి. శ్రీనివాస్ రాజు

పాపన్నపేట, సెప్టెంబర్ 30:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో బుధవారం ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే తునికి శాస్త్రవేత్త డా. ఎం ఎం. ఉదయ్ కుమార్ సేంద్రీయ వ్యవసాయం, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, జీవన ఎరువుల వినియోగం, రాబోయే యాసంగి సీజన్ లో సాగు చేయాల్సిన పంటల గురించి రైతులకు వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ, ఆర్గానిక్ కార్బన్, సేంద్రీయ కార్బనం లభ్యత, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ.. యాసంగిలో వరికి బదులుగా ఆరు తడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. నూనె గింజలు, పప్పు దినుసుల పంటల సాగుపై రైతులు మొగ్గు చూపాలని కోరారు. ఒక ఎకరం వరి సాగు చేసే భూమిలో రెండు, మూడు ఎకరాల ఆరుపడి పంటలను సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చికోడ్ చైర్మన్ సిద్ధంశెట్టి దత్త రాజు, సీఈఓ పి. ప్రశాంత్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన జీవన్‌రెడ్డి

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జగిత్యాల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను నిర్బంధిస్తే పంటలకు కరెంటు ఎవరు అందిస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పికి నీటిని ఎత్తిపోయడంతో పాటు నిరంతర విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రాణహిత నది నీరు వృథాగా దిగువకు వెళ్తున్నప్పటికీ వినియోగించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించి సాధ్యమైన మేరకు వినియోగంలోకి తీసుకురావాలని, రబీ పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పిని నీటితో నింపాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు, విద్యుత్, ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ప్రభుత్వం కాపాడాలని, అక్రమ నిర్బంధాలకు స్వస్తి పలికి అరెస్టు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మండల అధ్యక్షుడు తేలు రాజు, సర్పంచ్ ఆకుల రమేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కొండ్ర రాంచంద్ర రెడ్డి, కొక్కు గంగన్న, కొండ్ర సుబ్బారెడ్డి, మర్రిపల్లి శేఖర్, సాంబరి గంగాధర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ పంచాయతీలో అక్రమ కట్టడాన్ని తొలగించాలి

-1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణం..
-చింతలచెరువు బఫర్‌జోన్‌లో సెల్లార్‌తో భారీ భవనం
-3-1-236/4, 3-1-236/2 స్థలాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్
-చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు ఫిర్యాదు

చుంచుపల్లి, సెప్టెంబర్ 30:( తెలంగాణ పత్రిక)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో 3-1-236/4, 3-1-236/2 ఇంటి నంబర్లకు సంబంధించిన స్థలాల్లో 1/70 చట్ట నిబంధనలకు విరుద్ధంగా, చింతలచెరువు బఫర్‌జోన్‌లో సెల్లార్‌తో కూడిన అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు చుంచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చింతలచెరువు బఫర్‌జోన్ పరిధిలో నిర్మాణం చేపట్టడం వల్ల చెరువు పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘనకు గురవుతున్నాయని దరఖాస్తులో పేర్కొన్నారు. సంబంధిత నిర్మాణదారులకు గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. 1/70 చట్ట నిబంధనలపై విచారణ 3-1-236/4, 3-1-236/2కు సంబంధించిన భూముల హక్కులు, రికార్డులు, నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ ప్రణాళిక, సెల్లార్ నిర్మాణానికి అనుమతి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కోరం వెంకటేశ్వర్లు కోరారు. ముఖ్యంగా ఆయా భూములు 1/70 చట్ట పరిధిలోకి వస్తాయా, చట్ట నిబంధనలకు విరుద్ధంగా భూమి బదలాయింపు లేదా ఇతర లావాదేవీలు జరిగాయా అనే విషయాలను రెవెన్యూ అధికారులు రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చింతల చెరువు బఫర్‌జోన్ హద్దులను అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించి, నిర్మాణం బఫర్‌జోన్ పరిధిలోనే కొనసాగుతోందా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో సర్వే చేసి తేల్చాలని కోరారు. పంచాయతీ నోటీసులను బేఖాతరు చేశారంటూ ఆరోపణ గ్రామపంచాయతీ అధికారులు నిర్మాణదారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కోరం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన నోటీసుల అనంతరం కూడా నిర్మాణం కొనసాగించినట్లయితే అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి నిర్మాణం అనుమతులు లేకుండా లేదా మంజూరైన అనుమతులకు విరుద్ధంగా చేపట్టినట్లు విచారణలో తేలితే, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి అక్రమ కట్టడాన్ని తొలగించాలని కోరం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణానికి సహకరించిన లేదా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసినట్లు తేలిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరారు. చింతలచెరువు బఫర్‌జోన్, గిరిజనుల భూములు, 1/70 చట్ట పరిరక్షణకు సంబంధించిన అంశాలను అధికారులు సీరియస్‌గా తీసుకుని సమగ్ర విచారణ నిర్వహించి, అక్రమ నిర్మాణంపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# చలో సిరిసిల్లకు భారీగా తరలిన జగిత్యాల కాంగ్రెస్ శ్రేణులు

-జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):




120 కి పైగా బస్సులు 150కి పైగా కార్లలో కార్యకర్తలు నాయకులు బయలుదేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం నుంచి ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సిరిసిల్లకు బయలుదేరారు. జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాలు గ్రామాలు పట్టణ ప్రాంతాల నుంచి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా 120 కి పైగా బస్సులు 150 కి పైగా కార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిరిసిల్లకు బయలుదేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మండల పట్టణ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎల్. రమణ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):




జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులు వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రభుత్వం నుండి సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించారు. 18 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 3,94,500/- విలువగల ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్సీ ఎల్. రమణ క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాధితుల అర్జీలను స్వీకరించి సకాలంలో సాయం అందేలా ఎమ్మెల్సీ ఎల్. రమణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యవసర సమయంలో స్పందించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ కు లబ్ధిదారులు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ నాయకులు అయిల్నేని సాగర్ రావు పట్టణ కౌన్సిలర్ కోరుకంటి రాము మాజీ జడ్పీటీసీ కొలముల రమణ వొళ్ళేం మల్లేశం దయ్యాల మల్లారెడ్డి వొళ్ళాల గంగాధర్ వనమాల నిరంజన్ సాగి సత్యం రావు మండల అధ్యక్షులు బర్కం మల్లేశం తేలు రాజు అనంతుల గంగారెడ్డి రత్నాకర్ రావు చిట్నేని రవీందర్ రావు బాదినేని రవి నీలి ప్రతాప్ నవ్వోత్ రవీందర్ అనుమల్ల మహేష్ అరవెల్లి లక్ష్మణ్ చిరంజీవి అజ్జర్ ఖాన్ చెట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

-గతంలో ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి....
-డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేయడం, ఇబ్బంది పెట్టడం దుర్మార్గమైన చర్య..
-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపెట్టకుండా దుకాణాలను తొలగించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని అన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టే ముందు వారికి తగినంత సమయం ఇచ్చి, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా జీవనోపాధికి అనుకూలమైన ఏర్పాట్లు చేసిన తర్వాతే తొలగింపు చర్యలు చేపట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, సెలూన్లు తదితర చిన్న వ్యాపారాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి పరిస్థితిని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. ఇప్పటికైనా బాధిత చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా టెండర్లు పిలిచి ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా గతంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేశారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఎన్నికల సమయంలో పనులు చేస్తున్నట్లు చూపించి, ఎన్నికల అనంతరం వాటిని పెండింగ్‌లో పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు భూపాలపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ మేలు చేసే విధంగా ఉండాలి తప్ప, కొంతమంది పేదలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉండకూడదని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో భూపాలపల్లి పట్టణంలోని పేదల కోసం సుమారు 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. అందులో సుమారు 500 ఇళ్లను తమ హయాంలోనే పేద కుటుంబాలకు అందించామని చెప్పారు. ఇళ్లను పొంది నాలుగేళ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కుటుంబాలను ఇప్పుడు మళ్లీ విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఉదయం వ్యవసాయ కూలీలుగా, ఇతర వృత్తుల్లో పనిచేయడానికి వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, మమ్మల్ని కలవకపోతే మీ ఇల్లు పోతుంది అంటూ కొంతమంది భయపెడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే దృష్టి సారించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పేదల ఇళ్లను ఆసరాగా చేసుకుని మధ్యవర్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలి, భయపెట్టే పరిస్థితులుసృష్టించకూడదుప్రజల జీవనోపాధిని కాపాడుతూ, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలను తక్షణమే నిలిపివేయాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# మోదీపై,హిందూ దేవతలపై, సీఎం అనుచిత వ్యాఖ్యలు

-భాజపా ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం

పాలకుర్తి సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మోదీ పై,హిందూ దేవతలపై, సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పాలకుర్తి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో.సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి దొంగరి మహేందర్ తో కలిసి మాట్లాడుతూ దేశ ప్రధానిపై రాజకీయ విమర్శలు చేయడం,హేయమైన చర్య అని,కోట్లాదిమంది హిందువులు ఆరాధించే శ్రీరాముడు పరమశివుడు, వంటి దేవతలను రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడడం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందనిఅన్నారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలకు స్థానం ఉందని, అయితే హిందూ దేవుళ్లకు రాజకీయ వ్యాఖ్యలకు వేదికగా మార్చడం సమంజసం కాదని అన్నారు,ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత ఉంటుందని ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ సంయామనం పాటించాలని సూచించారు,ముఖ్యమంత్రి మాటలను వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్, బిజెపి మాజీ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ళ ఉపేందర్ రెడ్డి,వాసు యాదవ్ మండల ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,దేవరాజు, బొచ్చు సురేష్ యాదవ్, కడుదుల నిరంజన్, ఇలవెల్లి యాకయ్య,శ్రీనివాస చారి,బెల్లంకొండ ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మాలల హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ మాల మహానాడు నాయకులు

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలోని 30 లక్షల మంది బాలల హక్కుల కోసం మాల విద్యార్థులు, మాల ఉద్యోగుల, భవిష్యత్తు కోసం పోరాడుతున్న మాల సంఘాల నాయకులను ఈరోజు కరీంనగర్ జిల్లా మరియు సిరిసిల్ల జిల్లాకు ముఖ్యమంత్రి గారు వస్తున్నారని కరీంనగర్ జిల్లాలో మాల సంఘాల నాయకులను జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లల కనకరాజు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై మాల మహానాడు కార్య నిర్వాహక అధ్యక్షురాలు గంటల రేణుక జై మాల మహానాడు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సీట్ల ఈశ్వరి జై మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మద్దెల రాజేందర్, శాతవాహన శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కార్యకర్తలు గారాలను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది అరెస్టు చేయడం అన్యాయం అక్రమం దుర్మార్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇకనైనా మాలల మీద కక్ష కార్పన్యాలు వదిలేసి న్యాయమైన అభిమానులైన 20 లోపు రెండు రోస్టర్ పాయింటు మాలలకు ఏడు శాతం రిజర్వేషన్ కోసం వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ను కూర్చోబెట్టి అందరి సమక్షంలో సమస్యను పరిష్కరించాలని మారాలను ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వంలో ఉన్నాం కదా అని న్యాయం మనకు హక్కుల కోసం పోరాడుతున్న మాల సంఘాల నాయకులను దేశరత్నుగా విడుదల చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, మాల సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షులు చెరుకు రామచంద్రం, రాష్ట్ర నాయకులు గోపోజ్ రమేష్, జాతీయ నాయకులు తాళ్లపల్లి రవి, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ వీర బాలకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి గారికి అతి సన్నితుడైన మాల ప్రజా ప్రతినిధులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకు వెంకటస్వామి, ప్రభుత్వ విప్పు అద్దెక్కి దయాకర్, గారు మరియు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, సంఘాల చైర్మన్లు, మాల జాతీయ రాష్ట్ర నాయకులు, ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే రోస్టర్ విధానం 99 జీవోలు రద్దు చేయాలని 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఐదు శాతం రిజర్వేషన్ నుంచి ఏడు శాతానికి పెంచాలని మాల సమాజానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం జై మాల జై భీమ్

# పాఠశాలల తనిఖీ.. మరియు వైద్య అవగాహన కార్యక్రమం నిర్వహించిన వైద్యాధికారిని నవత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం, మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారిని డాక్టర్ నవత ఆధ్వర్యంలో మండలంలోని కొరికిషలా మరియు కేజీబీవీ, టి జి ఎం ఎస్ పాఠశాలలను సందర్శించి సమగ్ర తనిఖీతో పాటు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వారికి వ్యక్తిగత పరిశుభ్రత (గ్రవతీంశీఖ్రీ ఎఎస్త్రఅవఅవ), ఆరోగ్యకరమైన జీవనశైలి, శుభ్రత పాటించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలకు సంబంధించిన వ్యక్తిగత ఆరోగ్యం, రుతుక్రమ పరిశుభ్రత మరియు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెండు పాఠశాలల హాస్టళ్లను, వంటగదులను మరియు విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పూర్తిగా పరిశీలించారు. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన సూచనలు మరియు సలహాలను అందించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత మరియు వ్యాధుల నివారణకు సంబంధించిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బుగ్గారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

-అధ్యక్షునిగా దూడ జీవన్ ప్రధాన కార్యదర్శిగా జైశెట్టి రాకేష్



జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నాం కిషన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసి పాత్రికేయుల సమస్యలు హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఐక్యంగా పని చేయాలని నిర్ణయించారు. ఈ కార్యవర్గంలో వర్కింగ్ ప్రేజిడెంట్ గా చిర్ర సత్యం అధ్యక్షునిగా దూడ జీవన్ ఉపాధ్యక్షులుగా వెల్గటూర్ ప్రేమ్ కుమార్ దొంతమల్ల సురేష్ ప్రధాన కార్యదర్శిగా జైశెట్టి రాకేష్ కార్యదర్శులుగా మేడిపల్లి గంగాధర్ నక్క శంకర్ సంయుక్త కార్యదర్శిగా బొమ్మెన శ్రీహరి ప్రచార కార్యదర్శిగా బత్తిని తిరుపతి కార్యవర్గ సభ్యులుగా జానకిరామ్ తోవిటి వెంకట స్వామి అవ్వ సాయికృష్ణ నక్క సునీల్ కళ్లెం నగేష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుగ్గారం మండలంలోని పాత్రికేయులందరి ఐక్యతకు కృషి చేస్తామని పాత్రికేయుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30

జయశంకర్ భూపాలపల్లి నియోజక వర్గం రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామానికి చెందిన తక్కలపెల్లి అఖిల్, కుడుదుల లింగయ్య, మూలగుండ్ల పద్మ , అలాగే గూడేపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సుమంత్ గౌడ్, నూకల ఐలు కొమురు వివిధ కారణాలతో మృతి చెందగా, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి నివాసాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఎండీ అఫ్రీజ్ తండ్రి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని మరియు భాగీర్తిపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, సినీ యాక్టర్ తాళ్లపెల్లి దామోదర్ గౌడ్ హార్ట్ సర్జరీ అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా, ఆయనను పరామర్శించారు. అలాగే ప్రమాదంలో కాలు విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పిట్టల రతన్ కుమార్, తోట సదానందం గార్లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లా నరసింహులు జయంతి వేడుక పోస్టర్ ఆవిష్కరణ



పాలకుర్తి సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):

బడుగు బలహీన వర్గాల ఉద్యమ నాయకుడు నల్లా నరసింహులు 100వ జయంతి అక్టోబర్ 2వ తేదీన పురస్కరించుకొని, జనగామ జిల్లా కేంద్రంలో గల బతుకమ్మ కుంటలో జరిగే ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ని పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న నల్లా నరసింహులు విగ్రహం వద్ద ఆవిష్కరణ చేసిన పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ.ఈ కార్యక్రమంలో మాచర్ల సారయ్య, పోగు శ్రీనివాస్, చిదురాల ధనుంజయ్, ల్యాబ్ వెంకన్న, చిదురాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు ఎప్పుడు వస్తాయో



రేగోడు , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:

మండల కేంద్రమైన రేగోడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు ఐదు నెలలుగా రావడంలేదని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు, ఈ దసరా పండుగకు మా వేతనాలు వస్తే బాగుంటుందని కార్మికులు ఆశ బావ వ్యక్తం చేస్తున్నారు, ఈ పండుగకు వేతనాలు అందుక పోతే. ఎవరి దగ్గర అప్పు సప్పు చేయవలసి వస్తుందని కార్మికులు దిగులు చెందుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు అందించాలని పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ



పాలకుర్తి,సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలంలోని ఎల్లరాయిని తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బుధవారం రోజు గోనె మైసులు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించి 2026-27 సంవత్సరం వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కొరకు డిసిఓని అనుమతి కోరుట గూర్చి,వానాకాలం వరి ధాన్యం కేంద్రాలలో సెంటర్ ఇన్చార్జిలను, ఎంట్రీ ఆపరేటర్లను నియమించుట ,వాయిదా మీరిన ఎల్ టి, స్వల్పకాలిక పంట రుణాలను నోటీసులు ఇచ్చి వసూలు చేయుట,సంఘం ద్వారా నిర్వహించే ఎరువుల వ్యాపారం గూర్చి చర్చించి నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సోయాబీన్ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



ముధోల్:30సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో రైతు సాగుచేసిన (ఎన్ ఏంఈవో-వో ఎస్) పథకం కింద డీఎస్ బీ- 34 రకం సోయాబీన్ పంటను బుధవారం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త దినేష్, వ్యవసాయ అధికారి రచన లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. (ఎన్ ఏంఈవో-వో ఎస్) పథకం ద్వారా సోయాబీన్ సాగుచేసిన రైతులకు మెరుగైన నాణ్యత తో పాటు అధిక దిగుబడులు వస్తాయన్నారు. సోయాబీన్ నూనె గింజల పంటల విస్తీర్ణం, ఉత్పాదకత ను పెంపొందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయంలో ఆదాయాన్ని పెరుగుపరచడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాణి, రైతులు పాల్గొన్నారు

## నీటి సంరక్షణ అందరి బాధ్యత సర్పంచ్ బొప్పిడి గోపాల్

కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక



కడ్తాల్ మండలం రావిచెడు గ్రామంలో నీటి సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రావిచెడు సర్పంచ్ గోపాల్ అన్నారు సర్పంచ్ అధ్యక్షతన జలసరిపై గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొప్పిడి గోపాల్ మాట్లాడుతూ వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు ద్వారా ఎక్కడికి అక్కడే భూమిలోకి ఇంకెలా చూడాలన్నారు అందుకుగాను ఇంటింటికి ఇంకుడు గుంతతో పాటు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మాణానికి నిధులు మంజూరు అవుతాయని చెప్పారు వర్షాకాలంలో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని పేర్కొన్నారు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పార వెయ్యరాదని అన్నారు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్ నాయకులు బాలకృష్ణ శ్రీనివాస్ పాండు రమేష్ రాములు యాదవ్ రాఘవులు సాయికుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్ అగ్రికల్చర్ ఈవో వందన ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి మిషన్ భగీరథ సిబ్బంది శివలింగం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కులకై పోరాడుతాం

-తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు చింతపండు నరసయ్య

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు చింతపండు నరసయ్య మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు యొక్క తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క పార్టీకి గాని ఏ ఒక్క అధికారికి గాని రాజకీయపరంగా అనుకూలంగా గాని వ్యతిరేకంగా గాని పనిచేయడంగా కాదని రాష్ట్రంలో తమ గౌరవం కోల్పోతున్నారని హక్కులు మరియు సముచిత ప్రతినిత్యం కోసం జిల్లా జర్నలిస్టులు అందరూ ముఖ్యంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలో నిర్మల్ జిల్లా జర్నలిస్టులో అందరు కూడా మాకు సహకరించాలని ఎమ్మెల్సీ స్థానాల కోసం మన హక్కును సాధించుకున్నాడం కోసం మనం అందరం కూడా పోరాడేందుకు యొక్క కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కావున జర్నలిస్టుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ యొక్క కమిటీ ద్వారా కలిసికట్టుగా మన హక్కులకై భావాలను వ్యక్తపరిచి పదవుల కోసం పోటీకి అతీతంగా పోరాటం కోసమేనని జర్నలిస్టుల ప్రయోజనమే ఏకైక పనిచేయడం కోసమేనని ఈ యొక్క తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించామని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ తెలిపారు పలువురు జర్నలిస్టులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్నట్టు ఎన్ని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు సరియైన న్యాయం జరగటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే అందరి సహకారంతో ఎలాంటి వ్యక్తిగత లావాపేక్ష లేకుండా నిజాయితీ సమిష్టి నిర్ణయం మరి ఒకరి కోసం కాకుండా ప్రతి ఒక్క జర్నలిస్టు కోసం పదవుల కోసం కాకుండా జర్నలిస్టుల హక్కుల కోసం తమ వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా జర్నలిస్టుల గౌరవం కోసం అందరం ఒకే లక్ష్యం ఒకే మాటపై ముందడుగు వేస్తూ జర్నలిస్టుల హక్కులను సాధించేవరకు నిరంతరం పోరాటం చేయడమేనని ఈ యొక్క కమిటీ సంకల్పం కావున ప్రతి ఒక్క జర్నలిస్టు ముందుకు వచ్చి జర్నలిస్టు సత్తా ఏంటో చూపించి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరో కొన్ని రోజులలో కమిటీలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయ్యే ఈ యొక్క కమిటీని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యమని అన్నారు

## జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ

-సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
ఆసుపత్రి సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించాలి

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):





ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జిల్లాలో సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అత్యవసర వైద్య సేవల సన్నద్ధతను సమీక్షించారు. ఆసుపత్రిలోని దయాలసిస్ ఎమర్జెన్సీ రోగులకు అందుతున్న వైద్య సేవలు ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్యం మౌలిక వసతులు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పార్కింగ్ సమస్యలు రూఫ్ లీకేజీలు ధోబీ రూమ్ కిచెన్ తదితర సమస్యలను వైద్యులు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాబోయే నెల రోజుల్లోగా పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పార్కింగ్ సమస్య పరిష్కారానికి ఎస్పీ మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి పూర్తి స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఆరోగ్యశ్రీ నమోదు సంఖ్యను పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవల ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూరడంతో పాటు వైద్యులకు అందే ఇన్సెంటివ్‌లకు కూడా తోడ్పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు వార్డులు టెర్రస్ ప్రాంతాల్లో పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. టెర్రస్‌పై పేరుకుపోయిన వ్యర్థాలను రెండు వారాల్లోగా పూర్తిగా తొలగించి మెరుగైన శానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజ్ పనులను పరిశీలించారు.

## కొత్తపల్లిలో వీబీజీ రామ్‌జీ పనుల పై గ్రామసభ

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.





కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ వద్ద వీబీజీ రామ్‌జీ పథకం కింద నూతనంగా మంజూరైన పనులపై బుధవారం ప్రత్యేక గ్రామసభ స్థానిక సర్పంచ్ పుప్పల చిన్న గంగారం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కోటగిరి ఎంపీడీవో విష్ణు హాజరై ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించన పనులు చేపట్టవలసిన కార్యక్రమాలపై గ్రామాలలోని పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామానికి సంబంధించిన చిత్రపటాన్ని నేలపై వేసి వివిధ పనులపై ప్రజలకు ఏపీవో గంగారం గ్రామానికి సంబంధించిన చిత్రపటం ద్వారా గ్రామాలలో ఉన్న భవనంలో ప్రభుత్వ భవనాలు రోడ్లు కాలనీలు కోటగిరి నుండి బస్వాపూర్ వెళ్లే ప్రధాన రహదారి చుట్టుపక్కల ఉన్న వాటన్నిటిని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో విష్ణు, గ్రామ పాలన అధికారి విట్టల్ ఏపీవో గంగారం ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్ ఉప సర్పంచ్ కమలబాయి వార్డ్ మెంబర్ సతీష్ చంద్రకళ వజంత అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:



నియోజకవర్గ పరిధిలోని పట్టణాలు గ్రామాలు తండాల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మౌలిక వసతుల కల్పనకు అధికారులు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. బుధవారం స్థానికంగా ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్ విద్యుత్ శాఖల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న ప్రగతి పనులు పెండింగ్ ప్రాజెక్టులు కొత్తగా చేపట్టాల్సిన పనులపై సుదీర్ఘంగా చర్చించారు. రోడ్లు భవనాల (ఆర్అండ్‌బీ) శాఖ పరిధిలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వంతెనలు కల్వర్టుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, గిరిజన తండాల్లో సీసీ రోడ్లు అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని వీటికి సంబంధించిన నూతన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని వేలాడుతున్న విద్యుత్ లైన్లు దెబ్బతిన్న స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి క్షేత్రస్థాయిలో శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రగతి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ దిశానిర్దేశం చేశారు.

# బిసి అణగారిన వర్గాలపై అగ్రవర్ణాల కుట్ర

-కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ యేల్ల బాలకృష్ణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

బీసీ అనగారి వర్గాలపై అగ్రవర్ణాలు కుట్ర పన్నుతున్నారని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్ల బాలకృష్ణ ఆరోపించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి సభ పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్లెక్సీల లో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఫోటో పెట్టకపోవడం విచారకరమన్నారు. శ్రీనివాస్ బీసీ వర్గానికి చెందగా అగ్రవర్ణానికి చెందిన మహేందర్ రెడ్డి ప్లెక్సీలో ఫోటో పెట్టడానికి ఆసక్తి చూపకపోవడం బీసీలను అవమానించినట్లే అని అన్నారు నియోజవర్గంలో 80 శాతం ఉన్న బీసీల ఓట్లు వారికి అవసరం లేదా అని ప్రశ్నించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ ను పార్టీ అధిష్టానం నిర్ణయించిన అనంతరం కేకే వర్గానికి చెందిన నాయకులు కొంతమంది వర్గ



పోరుకు ఆజ్యం పోస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సభకు జనం సమీకరించే తరుణంలో కేకే వర్గానికి చెందిన నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తో బాహా బాహి కి దిగడం చూసిన వారంతా ముక్కున వేలేసుకున్నారని తెలిపారు. అందరిని కలుపుకొని పోవలసిన నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే గ్రూపు రాజకీయాలకు తెరదించుతూ పార్టీ ప్రతిష్ట కు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలము నియోజకవర్గ పార్టీలో జరుగుతున్న విషయాలు ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కేటీఆర్ నియోజవర్గంలో పట్టు నిలుపుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మాట ప్రకారం నియోజకవర్గానికి నిధులు కేటాయించి బహిరంగ సభలో పాల్గొని కాంగ్రెస్ పై పట్టు సాధించే దిశగా ప్రయత్నిస్తుండగా నియోజకవర్గానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు గ్రూపు రాజకీయాలకు తెరదీస్తూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసం కోల్పోయే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఇన్చార్జ్ రామగుండం వెళ్లే ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ వచ్చిన సందర్భంలో ఆయన సమక్షంలోనే మండల కాంగ్రెస్ గ్రూపులు బయటపడ్డాయి. విశ్వాసాన్ని కోల్పోక ముందే పార్టీ అధిష్టానం దృష్టి కేంద్రీకరించి నివారణ చర్యలు చేపట్టాలని బాలకృష్ణ కోరారు

# జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2 న చలో జగిత్యాల

-వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి.

జగిత్యాల సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక ):

దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపుమేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశవ్యాప్త నిరసన లో భాగంగా చలో జగిత్యాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల



చిరకాల సమస్యలు అయిన ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని,రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలని, నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్లతో అక్టోబర్ 2న అన్ని జిల్లా కేంద్రాలలో గాంధీ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టడంతో పాటు రాష్ట్ర గవర్నర్ కు, రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పిస్తామని తెలిపారు. అక్టోబర్ 2 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, రాష్ట్ర సోషల్, డిజిటల్ మీడియా సభ్యులు టీవీ సూర్యం, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, సాజిద్, మనోజ్, శంకర్ గౌడ్, జమీర్, రఘుపతి, శమ్ము తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించండి మహాప్రభో

-మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్లకు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ దండు సారయ్య

-మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలపై గళమెత్తిన జననేత దండు సారయ్య

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్30):





ఇల్లందు పట్టణంలో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, కోతులు, వీధికుక్కలు, సెంట్రల్ లైటింగ్, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరుతూ 13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ దండు సారయ్య బుధవారం ఉదయం మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్లకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జననేత దండు సారయ్య మాట్లాడుతూ..ఇల్లందు పట్టణంలోని పలువార్డుల్లో ప్రజలు మంచినీరు, పారిశుద్ధ్యం, కోతులు, వీధికుక్కలు, సెంట్రల్ లైటింగ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ మున్సిపల్ పాలకవర్గం పరిధిలోని ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయనీ సంబంధిత సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి పైపులైన్ల లీకేజీలు, మోటార్లు సరఫరా వ్యవస్థలో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపట్టి పట్టణ ప్రజలకు స్వాంతన చేకూర్చాలని పట్టణ ప్రజల తరపున తాను విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. నీటిసరఫరా సమయాలను కూడా క్రమబద్ధీకరించాలన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం కాకపోవడం వంటి సమస్యలు ఉన్నాయనీ పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించి చెత్తను సకాలంలో తొలగించడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలనీ తెలియజేశారు. అలాగే పలు ప్రాంతాల్లో కోతులు ఇళ్లలోకి ప్రవేశిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండటంతో పాటు వీధికుక్కల బెడద కూడా పెరుగుతోందనీ చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసి నిబంధనల ప్రకారం తగినచర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ దండు సారయ్య హితవు పలికారు. ఇల్లందు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌లో కొన్నిలైట్లు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో రహదారి చీకటిగా మారుతున్నాయని అదేవిధంగా పట్టణంలోని పలువార్డుల్లో వీధిలైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సెంట్రల్ లైటింగ్, వీధిలైట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేసి అవసరమైనచోట్ల కొత్తలైట్లు ఏర్పాటు చేయాలనీ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించేలా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రాథమిక సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో నెలకొన్న ఈసమస్యలపై వెంటనే క్షేత్రస్థాయి చర్యలు చేపట్టి పరిష్కరించాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలతో కలిసి తాను సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామనని కౌన్సిలర్ దండు సారయ్య హెచ్చరించారు. నన్ను గెలిపించిన నా 13వ వార్డు కుటుంబంతో పాటు ఇల్లందు పట్టణ ప్రజల సమస్యలపై సైతం నిరంతరం తాను ప్రజలపక్షాన పోరాడుతూనే ఉంటానని 13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్, జననేత దండు సారయ్య పేర్కొన్నారు.

# యోగ క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ కేశవరావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

ఈ నెల 11, 12 తేదీలలో యోగ అసోసియేషన్ ఆధ్వర్యం లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గంభీరావుపేట చెందిన డీకొండ వైష్ణవి 8-10 వయస్సు విభాగం లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కాగా అట్టి పోటీలు అక్టోబర్ 2 నుండి 3 వరకు జైపూర్ (రాజస్థాన్)లో జరిగే జాతీయ స్థాయి యోగ పోటీలలో పాల్గొనబోతుందని సైమా అకాడమీ కోచ్ దేవయ్య, విక్రం తెలిపారు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారిణికి కొల్లమద్ది మాజీ సర్పంచ్ కేశవరావు గంభీరావుపేట మండల మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారు ఆర్థిక సహాయం అందజేశారు ఈకార్యక్రమం లో గంభీరావుపేట మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మండల కన్వీనర్ భాను, పిఈటిలు భాను రేఖ కోచ్ విక్రం, దేవయ్యలు పాల్గొన్నారు



## సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

నిర్మల్ జిల్లాలో తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ మరియు జనరల్ సెక్రెటరీ బత్తుల గణేష్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా చింతపండు నరసయ్య జనరల్ సెక్రెటరీగా ఉప అధ్యక్షుడిగా కోల్కొండ నరసయ్య గా నియమితులు అయ్యారు ఇంకా ఒక ఉపాధ్యక్షుడు ఒక కార్యదర్శి ఒక కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యులు కావలెను అనుభవం గల వారు సోమవారం ఉదయం 11 గంటలకి టీఎన్జీవో భవన్లో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుంది సబ్ జర్నలిస్టులు సభ్యులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యవర్గం నీ జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వరస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ హరి గోపాల్ కుటుంబానికి బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.

## కట్టుకాల్వ తండాలో అంగన్‌వాడీ భవనానికి భూమిపూజ

-చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



బొంరాస్‌పేట్ - తెలంగాణ పత్రిక:

మండలంలోని కట్టుకాల్వ తండాలో నిధుల ద్వారా మంజూరైన రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన అంగన్‌వాడీ భవనానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. తండాలో అంగన్‌వాడీ భవనం లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో నూతన భవనం మంజూరు కావడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తండా సర్పంచ్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంశీకృష్ణ, తండా పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, అంగన్‌వాడీ టీచర్, ఉపసర్పంచ్ జాంకుబాయి, తండా పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే అంగన్‌వాడీ చిన్నారులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తండావాసులు కోరారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



బొంరాస్‌పేట్ - తెలంగాణ పత్రిక:

మండలంలోని మెట్లకుంట, లోతుకుంట, గుబ్బడి తండాలకు సంబంధించిన పాఠశాలల విద్యార్థులకు రెండో జత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల కొలతలను ముందుగా తీసుకుని, వాటికి అనుగుణంగా దుస్తులను కుట్టించి సిద్ధం చేసి విద్యార్థులకు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను అందించడం ద్వారా వారు సౌకర్యంగా పాఠశాలకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఎూూ తదితరులు పాల్గొని విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

## షోటోకాన్ లో గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్లు

-బాలుకుమార్, రమేష్ లను అభినందించిన ఎమ్మెల్యే



పాలకుర్తి, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు పోటీల్లో పాలకుర్తి ప్రాంత యువకులు బానోతు బాలుకుమార్, బానోతు రమేష్‌లు అరుదైన ఘనత సాధించారు. వివిధ దేశాల నుంచి 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో షాటోకాన్ విభాగంలో ప్రతిభ కనబరిచి వీరు గిన్నిస్ రికార్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన తండా నుంచి వచ్చి కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడంతో పాటు, వేలాది మందికి ఉచితంగా శిక్షణనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాలుకుమార్, రమేష్‌లు ప్రాంతం పేరును నూతన శిఖరాలకు చేర్చారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మధార్,పెనుగొండ రమేష్, తిర్మలగిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య,శాతపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి యాకన్న,మాజీ ఉప సర్పంచ్ మరోజోడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సోమశేఖర రావును అధ్యక్షుడిగా నియమించాలని నాయబ్ తహసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేత





కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.

కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎత్తోండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో ఉన్న ఐదు గ్రామాల రైతులు కోటగిరి తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చి నాయబ్ తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... సెప్టెంబర్ నెలలో సంఘం పరిధిలో ఉన్న గ్రామ రైతులు సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకీగ్రీవంగా పిఎసిసిఎస్ సంఘానికి కొత్త సోమశేఖర రావును అధ్యక్షునిగా నియమించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అతనికి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ నేడు కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం రైతులందరూ కలిసి అందజేయడం జరిగిందన్నారు. 2018 సం :నుండి 2023 సంవత్సర కాలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అధ్యక్షునిగా చేసిన వ్యక్తి ఆ సమయంలో సంఘంలోని ఆర్థిక ఇబ్బందులు లావాదేవీలు, ఎరువుల కొరత రైతులకు సేవలు సక్రమంగా సరఫరా చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సహకార సంఘానికి సోమశేఖర రావు అధ్యక్షునిగా చేసిన సమయంలో సంఘం ఆర్థిక బాటలో ఉందని గుర్తు చేశారు. ఐదు గ్రామాలలో ఉన్న రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో వరిధాన్యకాటాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసినరని రైతులు గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి నామినేటెడ్ అధ్యక్షులుగా నియమించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని రైతులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎంపీ సురేష్ శెట్కార్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు దేశాయ్ రాజేష్ కిష్టయ్య దాదు రంగా గౌడ్ సాయిలు మునవర్ నాగయ్య లక్ష్మణ్ చంద్రయ్య రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్, అక్షరాస్యత అవగాహన

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.



పోతంగల్ మండల కేంద్రంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇంచార్జ్ హెచ్ ఎం లత అధ్యక్షతన, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మదన్ మోహన్ ముఖ్య వక్తగా, ఉపాధ్యాయురాలు నిర్మల ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోటీ ప్రపంచంలో ఎన్నో రకాల విద్యా అవకాశాలు, వివిధ కెరీర్ మార్గాలు ఉన్నాయన్నారు. చాలా మంది విద్యార్థులు సరైన అవగా హన లేకపోవడం వల్ల ఏ దారి ఎంచుకోవాలో తెలియక సతమతమవుతుంటారు. అప్పుడు ప్రతి విద్యార్థికి కెరీర్ గైడెన్స్ ఎంతో అవసరం అవుతుందన్నారు. సరైన సమయంలో, సరైన మార్గదర్శకత్వం లభిస్తే ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, నచ్చిన రంగంలో అద్భుతాలు సృష్టించగలరన్నారు. నేడు డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ (స్వయం ఉపాధి), డిజైనింగ్, జర్నలిజం వంటి వందలాది కొత్త రకాల కెరీర్ ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ కలలు నిజం కావాలంటే కేవలం ఆలోచన ఉంటే సరిపోదు, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, కొత్త విషయాలను నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోని, ఆ లక్ష్యం వైపు అడుగులు వేయడానికి ఇటువంటి గైడెన్స్ ప్రోగ్రామ్స్ ఇచ్చే సలహాలను, సూచనలను పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు. అందరికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలన్నారు. రాయడం నేర్చుకోవడం మాత్రమే కాదు. నిజమైన అక్షరాస్యత అంటే సమాజంలో మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తించడం, సరైన జ్ఞానాన్ని సంపాదించడం, ఆ జ్ఞానంతో మన జీవితాలను మెరుగుపరుచుకోవడం ముఖ్యమన్నారు చదువు అనేది ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే పరిమితం కాకూడదు, అది ఒక మనిషి ఆలోచనా విధానాన్ని మార్చాలన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్, ఫైనాన్సియల్ లీటరసీ, గురించి వారు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన జిల్లా క్రీడాకారులు







-క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహించిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు అద్భుత ప్రతిభ కనబరిచి 111 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు.జిల్లా క్రీడాకారులు వివిధ విభాగాల్లో 12 బంగారు, 9 వెండి, 6 కాంస్య పతకాలు సాధించి మొత్తం 27 పతకాలు సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ విజేతలైన యువ క్రీడాకారులను అభినందించారు. మారుమూల గ్రామాల్లో నివసిస్తూ కనీస వసతులు, సదుపాయాలు అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టడం ఎంతో గర్వకారణమని అన్నారు.క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు చదువుపై కూడా సమానమైన శ్రద్ధ చూపుతూ విద్యలోనూ రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని సూచించారు. జిల్లా యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటిన క్రీడాకారులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అంతస్తుల మీద అంతస్తులు.. నిబంధనలు గాలికి!

-శేరిలింగంపల్లి ఏపీహెచ్‌బీ కాలనీలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం

-ప్లాట్ నంబర్--02లో నిర్మాణం.. కళ్లముందే పనులు సాగుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారుల నిఘా ఏది?

-రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,

సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి డివిజన్, జీహెచ్‌ఎంసీ సర్కిల్--49 పరిధిలోని ఏపీహెచ్‌బీ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణం కొనసాగుతోంది. ప్లాట్ నంబర్--02, డీఎల్‌ఎఫ్ కంపెనీ గేటు నంబర్--2 ఎదురువీధిలో చేపట్టిన ఈ నిర్మాణం ఇప్పటికే పలు అంతస్తులతో రూపుదిద్దుకోగా, భవనం కింది భాగంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. భవన నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలిస్తే మంజూరైన భవన ప్రణాళికకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? లేక అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలోని కీలక ప్రాంతంలో ఇంతటి భారీ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఎలాంటి పర్యవేక్షణ చేపట్టిందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**భవన అనుమతి ఎన్ని అంతస్తులకు?**

ప్లాట్ నంబర్--02లో నిర్మిస్తున్న భవనానికి జీహెచ్‌ఎంసీ నుంచి మంజూరైన భవన ప్రణాళిక ఏమిటి? అందులో ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు? ప్రస్తుతం నిర్మించిన అంతస్తులు మంజూరైన ప్రణాళికకు అనుగుణంగా ఉన్నాయా? అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది అదేవిధంగా నిర్మాణానికి సంబంధించిన సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, నిర్మాణ విస్తీర్ణం,




భవన ఎత్తు తదితర నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీ చేయాల్సి ఉంది.

**కళ్లముందే నిర్మాణం.. అధికారుల నిఘా ఏది?**




నిర్మాణ పనులు బహిరంగంగా కొనసాగుతున్న సమయంలో సంబంధిత అధికారులు భవనాన్ని తనిఖీ చేశారా? నిర్మాణ అనుమతులు, మంజూరైన ప్లాన్‌ను పరిశీలించారా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకవైపు నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతుండగాలి మరోవైపు ప్రధాన ప్రాంతంలో ఇంతటి బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికుల్లో చర్చ జరుగుతోంది.

**అనుమతుల వివరాలు బహిర్గతం చేయాలి**

ఈ భవనానికి సంబంధించిన మంజూరైన భవన ప్రణాళిక, అనుమతించిన అంతస్తుల సంఖ్య, నిర్మాణ విస్తీర్ణం, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి వాస్తవాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అనుమతికి మించిన నిర్మాణం జరిగితే చర్యలు ఎప్పుడు? నిబంధనలను పర్యవేక్షించాల్సిన టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం ఇప్పటివరకు ఏం చేసింది? కళ్లముందే నిర్మాణం సాగుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అక్రమ అంతస్తులకు అడ్డుకట్ట ఎప్పుడు? అనే ప్రశ్నలకు జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది..

# ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో కీలకం

-విశ్రాంత డీఈఓ ఎల్లంకి శ్రీనివాసరెడ్డి
-విష్ణువర్ధన్ రెడ్డి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

నంగునూరు, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో కీలకమైందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని విశ్రాంత సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేసిన పరకాల విష్ణువర్ధన్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగాబట్టు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి ఉపాధ్యాయ సేవలను కొనియాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన నంగునూరు, ధూళిమిట్ట, కోహెడ మండలాల విద్యాధికారులు తగిరెడ్డి దేశిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మయ్య, కరీంనగర్ జిల్లా బుగ్గారం మండల విద్యాధికారి అన్నాడి మోహన్ రెడ్డి, పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ప్రభాకరరావు, మాట్లాడుతూ, ఉపాధ్యాయుడిగా విష్ణువర్ధన్ రెడ్డి అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది విధుల నుంచి మాత్రమేనని, సమాజానికి మార్గదర్శనం చేసే బాధ్యత ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు. వెంకటాపూర్ సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి, పాలమాకుల పీఏసీఎస్ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్, ఉపసర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధి జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు పరకాల వెంకటరెడ్డి, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వల్లపు రెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎర్ర పార్థసారథి, బాణాపురం యాదగిరి, కొత్తపల్లి రవి, కత్తుల రాంరెడ్డి, పొన్నమల్ల హరికిషన్, భిక్షపతి తదితరులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.





# రహదారి నిర్మాణానికి అనుమతి

-అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 30.

శేరిలింగంపల్లి.. నేతాజీ నగర్ కాలనీలో నివాసం ఉండే పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రతినిత్యం పనుల కోసం అపర్ణ సరోవర్ దారి హాస్పిటల్కు వెళ్లాలన్న ఇంకేదన్నా పనుల మీద వెళ్లాలన్నా దారి పూర్తిగా మూసి వేయడం జరిగింది. ఈ రహదారి కోసం అధికారులకు చాలాసార్లు విన్నవించుకోవడం జరిగిందని కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలిపారు. అసోసియేషన్ వారు మాకు దారి కల్పించాలని జిహెచ్ఎంసి అధికారులకు వినతిపత్రం ఇవ్వగా వాళ్లు సానుకూలంగా స్పందించి ఈరోజు దారి చేయడానికి అనుమతి ఇచ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సూపర్వైజర్ లక్ష్మణ్, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, అన్నదొర, దశరథ్ నాయక్, గణేష్ నాయక్, బాల్రాజ్ సాగర్, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు దగ్గరుండి పనులు పర్యవేక్షించడం జరిగింది దారి కల్పిస్తున్నందుకు ఆదివారం అధికారులకు ధన్యవాదాలు తెలిపినారు కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.



# గోపనపల్లి తండా--వీకర్ సెక్షన్ మధ్య భారీ మట్టి డంపింగ్‌పై పరిశీలన





తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గ సెప్టెంబర్ 30.

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా మరియు వీకర్ సెక్షన్ మధ్య సర్వే నంబర్ 34లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సుమారు 30 అడుగుల మేర భారీగా మట్టిని డంపింగ్ చేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖాళీ ప్రదేశం మధ్యలో ఉన్న సహజ నీటి ప్రవాహ మార్గం ద్వారా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు గోపనపల్లి పెద్ద చెరువులోకి వెళ్లేది. అయితే ప్రస్తుతం ఆ నీటి ప్రవాహ మార్గం వద్ద భారీగా మట్టిని డంపింగ్ చేయడంతో నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడింది. ముఖ్యంగా సుమారు 30 అడుగుల ఎత్తు వరకు డంపింగ్ చేసిన మట్టి ఇళ్ల స్థాయికి సమీపంగా చేరడంతో, వర్షాల సమయంలో మట్టి జారడం, నీటి ప్రవాహం దారి మళ్లడం వంటి సమస్యలతో తమ ఇళ్లకు ముప్పు ఏర్పడుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను శంకరి రాజు ముదిరాజ్ మరియు గ్రామ ప్రజలు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకరి రాజు ముదిరాజ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సంబంధిత RI " సంఘటనా స్థలానికి రావాలని కోరారు. దీంతో RI అక్కడికి చేరుకుని మట్టి డంపింగ్ జరిగిన ప్రాంతాన్ని, సహజ నీటి ప్రవాహ మార్గాన్ని పరిశీలించారు. అనంతరం గంగాధర్ రెడ్డి , రాగం హరి శంకర్ యాదవ్ , శంకరి రాజు ముదిరాజ్ కలిసి సమస్యకు సంబంధించిన RI వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన RI సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, యాదయ్య,రవికుమార్, నరసింహ,రాము,పరశురామ్,నర్సింగ్,శ్రీకాంత్, అరుణ్,రాజు,ప్రమీల,సత్యమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలో చానకొండ విద్యార్థిని కి స్వర్ణ పథకం అభినందించిన సర్పంచ్

తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 30

ఓదెల మండలంలోని పోత్కపల్లి వశిష్ట స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న చానకొండ గ్రామానికి చెందిన దుద్యాల అబిసస్య మంచిర్యాల జిల్లా సోమయగూడెంలో త్రినేత్ర గార్డెన్ వేదికగా ఈనెల 20న నిర్వహించిన 6వ రాష్ట్రస్థాయి కుంపు కరాటే పోటీలో జూనియర్ విభాగంలో నిర్వహించిన డబుల్ నాన్చాక్ కరాటే లో అత్యుత్తమ ప్రదర్శన కనపర్చి ప్రత్యార్థులను అధిగమిస్తూ ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి పోటీలో స్వర్ణ పథకం సాధించడం పట్ల పలువురు అభినందించారు ఈ సందర్భంగా చానకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ జీల రాజు విద్యార్థిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కరెంటు మాస్టర్ కొండిళ్ల సదానందం వశిష్ట పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్ వినోద్ కుమార్ సాయి ప్రసాద్ రావు లింగారావు నిఖిల్ మౌటం అశోక్ తదితరులు పాల్గొన్నారు



## పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం



బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:

బొంరాస్‌పేట్ సెక్టార్‌లో పోషణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ సరోజ పోషకాహారం, విటమిన్ల ప్రాధాన్యతను గర్భిణీలు, తల్లులకు వివరించారు. గర్భిణీలకు శ్రీమంతాలు, ఆరు నెలలు పూర్తైన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ దశమ్మ, సిబ్బంది మహేష్, రాజు, ఉపసర్పంచ్ నందిని, గర్భిణీలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాస్తు రైలు కిందపడి ఓ యువకుడు మృతి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



చిన్నశంకరంపేట: ప్రమాదవశాస్తూ రైలు కింద పడి యువకుడు మృతి చెందాడు. బుధవారం మండల పరిధి మిర్జాపల్లి రైల్వే స్టేషన్లలో సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధి శాలిపేట గ్రామా నికి చెందిన నర్రా యాదగిరి కుమారుడు సత్యనారాయణ (32) భార్య 15 సంవత్సరాల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది కాగా. తండ్రి యాదగిరి మృతి చెందాడు. సత్యనారాయణ అతని తల్లి కూతురు ముగ్గురు ఇంట్లో ఉండేవారని గ్రామస్తులు తెలిపారు. కామారెడ్డి రైల్వే పోలీసులు శవాన్ని పంచనామ నిమిత్తం కామారెడ్డికి తరలించి చేస్తున్నట్టు చిన్న శంకరం పేట ఎస్సై శివానందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా కుత్బుల్లాపూర్ 285 పద్మనగర్ డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కట్టా కుమార్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు, మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి సూచనతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 284 డివిజన్ అధ్యక్షుడు సునీల్, కట్టా శోభాకుమార్, 285 డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు సానబోయిన సుజాత, నరసింహచారి, చంద్రకళ, మహేశ్వరి, సీనియర్ నాయకులు సిద్ధిరాములు, వసంత్, రాజశేఖర్, విమేశ్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి నీటిలో మునిగి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

గుర్తుతెలియని వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా నక్కలకుంట చెరువులో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీసి చుట్టుప్రక్కల ప్రాంతాలలో అడిగి వివరాలు తెలుసుకొనగా మృతుడు పాత ఇనుప సామాన్ అమ్మేవాడు అని స్థానికులు తెలిపారు . పోలీసులు కేసు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడ మరేఇతర కారణాలవల్ల మృతి చెందడానే కోణంలో దర్యాప్తును చేపట్టారు.

## జీవో 1181 ప్రకారం వేతనాలు చెల్లించాలి



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక.

సిఐటియు శంషాబాద్ మండల ప్రెసిడెంట్ జగ్గల సామ్యూల్ జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జీవో 1181 ప్రకారం వాటర్ మెన్, కంప్యూటర్ ఆపరేటర్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. జోనల్ కమిషనర్ చంద్రకళ త్వరలోనే వారు కోరిన వేతనాలను చెల్లించనున్నట్లు హామీ ఇచ్చినట్లు సందర్భంగా సిఐటియు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గల సామ్యూల్ ఏపూరి పవన్ కుమార్ మైలారం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## హాస్టల్ ప్రాంగణంలో కలుపు మొక్కల తొలగింపు..

## విద్యార్థుల ఇబ్బందులకు స్పందించిన చిన్నంశెట్టి యుగంధర్

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 30





దమ్మపేట మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల వసతిగృహ ప్రాంగణంలో గడ్డి, కలుపు మొక్కలు అధికంగా పెరగడంతో విషపూరిత జంతువులు సంచరిస్తున్నాయని విద్యార్థులు, బోధనా సిబ్బంది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్నంశెట్టి యుగంధర్ దృష్టికి తీసుకెళ్లారు.

**వెంటనే స్పందించి పరిష్కారం:**

విద్యార్థుల సమస్యను తెలుసుకున్న చిన్నంశెట్టి యుగంధర్ వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఉదయం వసతిగృహ ప్రాంగణాన్ని సందర్శించి కలుపు మొక్కలను తొలగించేందుకు కలుపు మందు పిచికారీ చేయించారు.

**కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, సిబ్బంది:**

విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై వసతిగృహ విద్యార్థులు, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోడాంజనేయ స్వామి ఆలయంలో కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, సిరిసిల్ల, సెప్టెంబర్ 30:

సిరిసిల్ల పట్టణ సమీపంలోని అగ్రహారం జోడాంజనేయ స్వామి ఆలయాన్ని కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన ఆలయానికి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దేవాదాయ అధికారులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, పూజా కార్యక్రమాల వివరాలను అధికారులు ఆయనకు వివరించారు.

## అక్రమ మొరం తవ్వకాలపై అధికారుల కొరడా

**-టిప్పర్, ఎటాచి, రెండు ట్రాక్టర్లు సీజ్**

జుక్కల్ ఆర్సి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30





మహమ్మద్‌నగర్ మండలం ముగ్ధంపూర్ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్న వాహనాలపై అధికారులు చర్యలు చేపట్టారు. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం అక్రమంగా మొరం తవ్వకాలు నిర్వహి స్తున్న ఒక టిప్పర్, ఒక ఎటాచి, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీజ్ చేసిన వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా మొరం, ఇసుక తవ్వకాలు లేదా తరలింపులు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మైనింగ్‌ను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్లకి ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30



సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారము నాడు ఐడపిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థ లోని మైనింగ్ సివిల్ విభాగములలో వివిధ హోదాలలో పని చేసి బుధవారం నాడు పదవీవిరమణ పొందుతున్న సింగరేణి సంస్థ జిఎం(సిపిడపి) ఏ.మనోహర్, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు కి పుష్పగుచ్చాలని అందజేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేసి ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని అదే విధముగా సుమారు 37 సంవత్సరాల పైన సుధీర్ఘ కాలం పాటు వారి వారి విభాగాలలో వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు తో పాటు, జిఎం(ఆర్‌డడి) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సిహెచ్‌పి) పి.ఎలిషా, జిఎం(ఎంపి) టి.శ్రీనివాస రావు, , జిఎం(ఐడపిఎం) సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాధం, జిఎం(ఈడఎం) యూజి మైన్స్ కే.యాదయ్య, జిఎం (ఈడఎం) వర్క్ షాప్ ఔ ఎనర్జీ మేనేజ్‌మెంట్) కె. శ్రీనివాసులు,జిఎం(బిడి)బి.రామదాసు, జిఎం(హెచ్‌ఆర్‌డి) ఆర్.విజయ ప్రసాద్, జిఎం(ఐడపిఎం) ఎం.వి.నరసింహా రావు, జిఎం (ఈడఎం) వర్క్ షాప్ ఔ ఎనర్జీ మేనేజ్‌మెంట్) కె. శ్రీనివాసులు,జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) కే.రామ్ మోహన్, జిఎం(ఫైనాన్స్) సిహెచ్.మురళీధర్, హెచ్‌ఓడి(ఆడిట్) కే.కవిత, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లో రాగుల కనకయ్య, రాగుల కృష్ణకు కీలక బాధ్యతలు

**-సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య**

**-నంగునూరు మండల అధ్యక్షుడిగా కృష్ణ**

నంగునూరు, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌లో సిద్దిపేట జిల్లా నంగునూరుకు చెందిన రాగుల కనకయ్య, రాగుల కృష్ణలకు కీలక బాధ్యతలు అప్పగించారు. రాగుల కనకయ్యను సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, రాగుల కృష్ణను నంగునూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తప్పెట శంకర్ చేతుల మీదుగా నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాగుల కనకయ్య, రాగుల కృష్ణలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకత్వం, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణకు, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తప్పెట శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.1.82 కోట్ల గంజాయి పట్టివేత

**-365 కేజీల గంజాయి స్వాధీనం.**

**-లారీ కారు బైక్ స్వాధీనం.**

**-ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30




ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు మూడు వాహనాల్లో తరలి వెళ్తున్న గంజాయిని ఖమ్మం జిల్లా భద్రాచలం డిటిఎఫ్ ఇతర ఎక్సైజ్ టీములు కలిసి పట్టుకున్నారు. ఈ మూడు వాహనాల్లో 365 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 1.82 కోట్లుగా ఉంటుందని ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు.

**కేసు వివరాల్లోకి వెళితే..**

భద్రాచలం వీరభద్ర ఫంక్షన్ హాల్ సమీపంలో డిటిఎఫ్ కొత్తగూడెం టీం తనిఖీలు నిర్వహించారు. ఈ తన్కీలో తొలతగా బైక్ పై వస్తున్న వ్యక్తి వద్ద తొమ్మిది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా కు చెందిన దివాకర్ మండల్(22) అనే వ్యక్తి వద్ద 9 కిలాల గంజాయితో పాటు బైకును సీజ్ చేశారు. బైక్ వెనక వస్తున్నటువంటి హుందాయి కార్ పై అనుమానం వచ్చి ఎక్సైజ్ టీములు తనిఖీలు నిర్వహించగా కారులో 100 కేజీల గంజాయి లభ్యమైంది. ఈ కేసులో ఎలక్ట్రిషన్‌గా పనిచేసే అటువంటి ఒరిస్సాకు చెందిన సుమన్ పాల్ (22) అదుపులోకి తీసుకున్నారు. కారు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను విచారించగా మరో లారీలో కూడా గంజాయి ఉన్నట్లు నిందితులు ఇచ్చిన సమాచారం.. కరుణ కరుణగిరి వద్ద ఆగి ఉన్నటువంటి లారీని తనిఖీలు చేయగా 263.2 కేజీల గంజాయి పట్టుబడింది. లారీ లో ఉన్న రాజశేఖర్ మార్గి (22), లారీ లో ఉన్న క్లీనర్ బ్రిజన్ నాసా(20) ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు వీరిద్దరు కూడా ఒరిస్సాకు చెందిన వ్యక్తులుగానే గుర్తించారు లారీ కూడా ఒరిస్సా ప్రాంతానికి చెందినదిగా ఉంది. కొత్తగూడెం డిటిహెచ్ సిఐ రమాదేవి మరో సిఐ కిష్టయ్య, నరేందర్ రెడ్డి తో పాటు ఎస్ఐ సలీముల్లా ఖాన్ శ్రీధర్ రావులతో కలిపి సిబ్బంది కరీం, మౌలాంకర్, వీరబాబు, శ్రీనివాస్, నర్సింహరావు, రమేష్, పార్థసారధి, విల్సన్, సీతారాం, వీరభద్రం, రాకేష్, కిరణ్, ప్రసన్న కుమార్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఖమ్మం టీంలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్ రావు,ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**- నంగునూరు ఎంఈవో తగిరెడ్డి దేశి రెడ్డి**

**-విద్యార్థులకు బ్యాగులు, షూస్, ఇతర వస్తువుల పంపిణీ ప్రారంభం**

నంగునూరు, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):




ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకో వాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అందించిన బ్యాగులు, షూస్, బెల్టులు, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఈ వస్తువులను పంపిణీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. భవిష్యత్తులో దేశాభివృద్ధికి సేవలందించే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి విద్యాభ్యాసానికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఎంఐఎస్ రజిత, మండల వనరుల కేంద్రం సిబ్బంది మధు, సీఆర్‌పీలు పెంటయ్య, ఉమాకాంత్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు వీడ్కోలు

తెలంగాణ పత్రిక, గచ్చిబౌలి, సెప్టెంబరు 30:

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సెప్టెంబరు 30న గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవాకాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన సేవలను కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాసేవ, నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీసు విధుల్లో సంపాదించిన అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని సూచించారు.

**పదవీ విరమణ పొందిన అధికారులు**

-ఎ. ముత్యంరెడ్డి -- డీసీపీ, క్రైమ్స్ అండ్ ఈఓడబ్ల్యూ
-ఎ. దామోదర్ -- ఎస్ఐ-181, స్పెషల్ బ్రాంచ్
-పి. బాలరాజ్ -- ఎస్ఐ-1615, మాదాపూర్ పోలీస్‌స్టేషన్
-పి. ఆంజనేయులు -- ఏఆర్ఎస్ఐ-1917, కార్ హెడ్‌క్వార్టర్స్, సైబరాబాద్



కార్యక్రమంలో డీసీపీ ఎ. ముత్యంరెడ్డికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, డీసీపీ కుత్బుల్లాపూర్ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, డీసీపీ కూకట్‌పల్లి రితిరాజ్, ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, మహిళా--శిశు భద్రత విభాగం డీసీపీ సృజన కర్ణం, సైబర్ క్రైమ్ డీసీపీ కె. పుష్ప, డీసీపీ (కార్ హెడ్‌క్వార్టర్స్) ఏడీసీపీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) వెంకట్‌రెడ్డి, ఏఓ (అడ్మిన్) వై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి. మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. ఇతర డీసీపీలు, ఏసీపీలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదును విస్తృతంగా చేపట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ శ్రేణులకు సూచించారు. గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని డివిజన్లు, వార్డులు, బూత్‌ల పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.

**అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాలి**

గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలంటే సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండటంతోపాటు, ఎన్నికల సంఘం నిర్దేశించిన అర్హతలను పూర్తి చేయాల్సి ఉంటుంది. సాధారణంగా అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా సమానమైన అర్హత సాధించి ఉండాలి. ఇందుకోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం-18 ద్వారా దరఖాస్తు చేయాలి. డిగ్రీ ధ్రువపత్రం, మార్కుల మెమో లేదా ఎన్నికల సంఘం సూచించిన ఇతర ఆధారాలను నిబంధనల ప్రకారం సమర్పించాల్సి ఉంటుంది. ఫారం-18లో ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గ ఓటరుగా ఉన్న వివరాలను కూడా నమోదు చేసే అవకాశం ఉంది. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు సాధారణ అసెంబ్లీ ఓటరు నమోదుకు భిన్నమైన ప్రక్రియ కావడంతో అర్హత ఉన్న వారు ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సమావేశంలో నాయకులు సూచించారు. ఎన్నికల సంఘం ఓటరు సేవల పోర్టల్ ద్వారా ఓటరు సంబంధిత సేవలు, దరఖాస్తు స్థితి తదితర వివరాలను కూడా తెలుసుకోవచ్చు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏరియా ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన/ శిక్షణను నిర్వహించడం జరిగినది

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

ఎస్సీపిఎల్- హెచ్ సి పి ఎల్ (జెవి) ఆఫ్ లోడింగ్ ప్రతి కార్మికులకు కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) శిక్షణ తప్పనిసరిగా అందించాలనే ఎస్సీసీఎల్ కంపెనీ జారీ చేసిన సర్క్యులర్ / ఆదేశాల మేరకు, 28.09.2026 సమయం 11:00ఘ.వ వి కే సీఎం మైన్ ఎస్సీ పిఎల్ హెచ్సిపిఎల్ (జె.వి) కంపెనీ క్యాంప్ ఆఫ్ లోడింగ్ కార్మికులకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ప్రాజెక్టు ఆఫీసర్ జి. శంకర్ వికే సీఎం గని మేనేజర్ ఎస్ ఎస్ ఆర్ మురళి సేఫ్టీ ఆఫీసర్ అనిల్ కుమార్ డ్రిల్లింగ్ ఇన్చార్జి రాందాస్ , కొత్తగూడెం



ఏరియా రెస్క్యూ టీం సభ్యులు కార్మికులు పాల్గొన్నారు. ఈ శిక్షణను వికే సీఎం మైన్ లో రెస్క్యూ టీమ్ నిర్వహించింది. శిక్షణలో వైద్య అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన సిపిఆర్ ప్రాథమిక విధానం



ప్రాక్టికల్ డెమోనేషన్ ద్వారా వివరించడం జరిగింది. శిక్షణలో పాల్గొన్న అఫ్లోడింగ్ కార్మికులందరికీ సిపిఆర్ విధానాన్ని అర్థం చేసుకునే విధంగా వివరించి, ప్రాక్టికల్ గా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు రికార్డు నిమిత్తం హాజరు కార్మికుల సంతకాలు తీసుకోబడినవి.

# అమిత్ షా పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**-బ్రహ్మణపల్లిలో అమూల్ పాల కంపెనీ భూమిపూజ కార్యక్రమ ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 సెప్టెంబర్

బ్రహ్మణపల్లి వద్ద అమూల్ పాల కంపెనీ భూమిపూజ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న హాజరుకానున్న నేపథ్యంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ బుధవారం కార్యక్రమ ప్రదేశాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, వీవీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వీవీఐపీ భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజలు, వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వీవీఐపీ పర్యటన నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు.



భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్, సీఐలు సందీప్ రెడ్డి, రంగకృష్ణ, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు గంగా రాజు, సుభాష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 30



దమ్మపేట: ఆదివాసీ సంక్షేమ పరిషత్ దమ్మపేట మండల నూతన కమిటీని రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా ఈ కమిటీ పనిచేస్తుందని నాయకులు వెల్లడించారు.

**నూతన కార్యవర్గ వివరాలు:**

గౌరవాధ్యక్షులు: ఊకే రాంబాబు, కల్లూరి రాజేష్
మండల అధ్యక్షుడు: కొర్సా వీధరాజు
ప్రధాన కార్యదర్శి: పెనుబల్లి రమేష్
కోశాధికారి: చాప నాగరాజు
ప్రచార కార్యదర్శి: గుండి నాగరాజు
మహిళా కార్యదర్శులు: తాటి రాధ, కుంజా ప్రేమకుమారి
వీరితో పాటు మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



**హక్కుల సాధనకు నిరంతర పోరాటం:**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొర్సా వీధరాజు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, చట్టాలు, జీవోల రక్షణ కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా బాధ్యతలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ సీనియర్ నాయకులు కురసం చిన్నరాజు, తాటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఎంపిక

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 30



దమ్మపేట: అంకంపాలెం ఆశ్రమ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కుంజా త్రిలోచన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలబాలికల రెజ్లింగ్ ఎంపికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం వేదికగా నిర్వహించిన పోటీలలో ఆమె అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.

**-ప్రధాన విషయాలు:**

**విభాగం:** పదిహేడేళ్ల లోపు బాలికల విభాగం (46 కిలోల బరువు విభాగం)

**ఎంపిక వివరాలు:** జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.

**పాఠశాల యాజమాన్యం అభినందనలు:** త్రిలోచన రాష్ట్రస్థాయి పోటీలలో కూడా రాణించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉప వార్డెన్ నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకన్న మరియు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## సిరిసిల్ల సభకు ఇల్లంతకుంట నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు ఇల్లంతకుంట మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎం. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఫాక్స్ చైర్మన్ రమణారెడ్డి , నాయకులు అంతగిరి వినయ్, ఓగ్గు రమేష్, ఉప్పల అమరేందర్, కార్తీక్, సుమన్, అంతగిరి బాల పోచయ్య, జమాల్, తదితర కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభకు బయలుదేరి వెళ్లారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మెదక్ జిల్లాలో అక్టోబర్ 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు

-ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
-ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు
-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 సెప్టెంబర్




మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని 30, 30(ఎ) సెక్షన్లు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. ఈ నిబంధనలు అమలులో ఉన్న సమయంలో పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సాధారణ రాకపోకలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు అనుమతి ఉండదన్నారు. అదేవిధంగా ప్రజాల, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, అశాంతికి కారణమయ్యే చర్యలకు పాల్పడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీస్ యాక్ట్ నిబంధనలను పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం



పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన రీ సర్వే ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జేసీ అనిల్‌కుమార్ సూచించారు. తొర్రూరు మండలం కొమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ద్వారా భూముల వివరాలు పక్కాగా నమోదై, భవిష్యత్తులో నెలకొనే భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతులకు తెలిపారు. సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్ గురువేష్, జీపీవో లలిత, లైసెన్స్‌డ్ సర్వేయర్లు వెంకన్న, బుచ్చన్న, సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల కలహాలతో పోస్టల్ ఉద్యోగిని ఆత్మహత్య

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)పత్రిక ప్రతినిధి

పున్నం సారయ్య : భార్యాభర్తల మధ్య నెలకొన్న కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ పోస్టల్ ఉద్యోగిని ఉరివేసుకుని మృతిచెందిన ఘటన తొర్రూరులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కొడకండ్ల గ్రామంలో పోస్టల్ శాఖలో పనిచేస్తున్న మందుల అంకిత (25)కు, నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న మందుల శశికాంత్‌తో వివాహమైంది. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా కలహాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో భర్త మాటలతో మనస్తాపానికి గురైన అంకిత.. తొర్రూరులో అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరివేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

-అన్న ప్రసన్న, శ్రీమంతాల కార్యక్రమం.

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.





గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కొమ రవ్వ, వెంకటర మణమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో పోషణ మాసం మన ఊరు – మన అంగన్వాడీ అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రసన్న చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..గర్భిణీలు వీలైనంత ఎక్కువగా ఆకుకూరలు తీసుకొని యోగ కార్యక్రమాలు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో మహిళలకు అంగన్వాడీ, వైద్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందనన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుండి అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.హెల్త్ సూపర్ వైజర్ అంగన్వాడీ టీచర్లు జ్యోతి సుజాత కల్పన శాంత అనిత ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఘనంగా (మాక్ పార్లమెంట్) విద్యార్థుల ప్రదర్శన అద్భుతం

-ప్రశంసించిన - అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ డీఈఓ రాము

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం 'మాక్ పార్లమెంట్' ( నమూనా పార్లమెంట్ ) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువల పట్ల చట్ట సభల పనితీరు పట్ల చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ విద్యాసంబంధిత కార్యక్రమంలో జిల్లాలోని 16 పి.యం శ్రీ పాఠశాలలకు చెందిన 32 మంది విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికార ప్రతిపక్ష నాయకులుగా మంత్రులుగా మరియు స్పీకర్‌గా తమ పాత్రల్లో ఒదిగిపోయి సభను ఎంతో హుందాగా వాస్తవిక పార్లమెంట్‌ను తలపించేలా నడిపించారు. ?ఈ మాక్ పార్లమెంట్‌లో భాగంగా విద్యార్థులు ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన అంశాలపై సభలో లోతైన చర్చలు జరిపారు. ?ఎల్ నినో వాతావరణ మార్పు భారతదేశంపై దాని ప్రభావం ?కృత్రిమ మేధస్సు (ఎఐ ) మరియు సమాజం పై దాని ప్రభావం ?ధరల పెరుగుదల సామాన్య ప్రజలపై దాని ప్రభావం ?ఎన్నికల సంస్కరణలు స్వేచ్ఛాయుత నిష్పాక్షికమైన ఎన్నికలు ?ప్రజా సమస్యలు ప్రభుత్వ పాత్రను వివరిస్తూ ఈ కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సభలో విద్యార్థులు నాలుగు రకాల బిల్లులను విజయవంతంగా ఆమోదించారు. ఏసిఎల్బి రాజాగౌడ్ మాట్లాడుతూ సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు




మాకు పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడానికి ఉపయోగపడతాయన్నారు. జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. "విద్యార్థులు ఎంచుకున్న జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చాలా అద్భుతంగా తార్కికంగా మాట్లాడారు. పార్లమెంటరీ విధానాలు సమకాలీన సమస్యలపై వారికి ఉన్న అవగాహన వాగ్దాటి ఎంతో అభినందనీయం అని డీఈఓ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను ఆలోచనా దృక్పథాన్ని సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్స్ మహేష్ నీరజ జోగరవి దాసరి రామస్వామి బోనగిరి దేవయ్య కొమురయ్య మహేష్ మహిపాల్ అజీమ్ జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 30:

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ సర్వే, పై ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రీ సర్వే పనులలో వేగం పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి , అన్ని మండలాల తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ అండ

-మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు

మంగపేట, సెప్టెంబర్ 30( తెలంగాణ పత్రిక ):



ఆపద సమయంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, అనారోగ్యంతో మృతి చెందిన బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కర్రి తిరుమల చిత్రపటానికి ఆయన నివాళు లర్పించారు. తిరుమల భర్త రామకృష్ణను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు రూ.5,000 ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, స్థానిక నాయకులు చాదా మల్లయ్య, వీరస్వామి, నరేష్, నాగార్జున, మోహన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

-తహసీల్దార్ కార్యలయం లో ఫార్మ్ -18 ద్వారా దరఖాస్తులు లభ్యం

మంగపేట, సెప్టెంబర్ 30( తెలంగాణ పత్రిక ):



వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతమైంది. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 01.11.2023 నాటికి లేదా అంతకంటే ముందే డిగ్రీ/సమానమైన డిప్లొమా పూర్తి చేసినవారు 01.11.2026 నాటికి ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు. అర్హులైన అభ్యర్థులు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, డిగ్రీ/డిప్లొమా సర్టిఫికేట్ (ఒరిజినల్ లేదా ప్రొవిజనల్), ఆధార్ కార్డు, ఓటరు కార్డ్ , నివాస ధృవీకరణ పత్రాలతో ఫార్మ్ --18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా లేదా మంగపేట తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చుని, పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు.

## మంగపేటలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక



మంగపేట, సెప్టెంబర్ 30( తెలంగాణ పత్రిక ):

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క, డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బసారీకారి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంపెల్లి వీరస్వామి, మైప లాలయ్య, పళ్ళికొండ యాదగిరి పాల్గొని, నూతన కమిటీలు గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి, ఎస్సీల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బోర్ నర్సాపూర్ అధ్యక్షుడుగా ఎల్పి. నర్సయ్య, ప్రధాన కార్యదర్శి దీగొండ దుర్గరావు, కోమటిపల్లి అధ్యక్షుడుగా కొత్త సాయిలు, ప్రధాన కార్యదర్శి గోడిశాల ముత్తయ్య, నీలాద్రిపేట అధ్యక్షుడుగా జాడి రవి, ప్రధాన కార్యదర్శిగా గాండర్ల సుధాకర్, పురేడుపల్లి అధ్యక్షుడుగా మంద కొమరయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి రాజమౌళి గ్రామాల నూతన కమిటీలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రైతు,విద్యుత్ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం





-మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.

-సుగ్లాంపల్లి 132కేవీఎస్ఎస్ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా.

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 30 ( తెలంగాణ పత్రిక )

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్లాంపల్లి 132కేవీ ఎస్ ఎస్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు.అదే విధంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ హిందూ దేవుళ్ళ పైన సీఎం రరేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి మాటలు మరొక సారి మాట్లాడితే హిందువులందరూ ఏకమై బయట తిరగనివ్వబోమని హెచ్చరించారు. అనంతరం ఎలక్ట్రిసిటీ డీఈ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్,కాసగోని నిర్మల,జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు రామగిరి అఖిల్,మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, మనకీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శిలు కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్,సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య,యువ మోర్చ అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,మహిళ మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,సమ్మి రెడ్డి,పెర్క రమేష్,దాసరి వెంకటేష్,ఎర్రం సంతోష్ రెడ్డి,కొంగర అనిల్,గాజే భాస్కర్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,పొలం వేణు,వడ్లకొండ శశి,దాసరి పూర్ణచందర్,నేరెళ్ళ శ్రీనివాస్, సుబ్బని సురేష్, ఈర్ల ప్రశాంత్,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2 న చలో జగిత్యాల

జగిత్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

దేశ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశవ్యాప్త నిరసనలో భాగంగా చలో జగిత్యాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలు అయిన ఇళ్ల స్థలాల కేటాయింపు హెల్త్ కార్డుల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని మీడియా సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలని నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్లతో అక్టోబర్ 2న అన్ని జిల్లా



కేంద్రాలలో గాంధీ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టడంతో పాటు రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పిస్తామని తెలిపారు. అక్టోబర్ 2 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మెదక్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి చాటాలి

-క్రీడాకారుల ప్రతిభకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదు

-రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు అండగా ఉంటా

-ప్రముఖ సంఘ సేవకులు గంజి శ్రీనివాస్

-పతక విజేతలను ఘనంగా సన్మానం




మెదక్జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక)30సెప్టెంబర్

క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను బుధవారం ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త గంజి శ్రీనివాస్ గుప్తా కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మెదక్ జిల్లాకు చెందిన విద్యార్థులు క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మెదక్ ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయితో పాటు ప్రపంచస్థాయికి చాటాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించగలరని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ప్రతిభావంతుడైన విద్యార్థి క్రీడలకు దూరం కాకూడదని పేర్కొన్నారు.రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు అవసరమైన మేరకు ఆర్థిక సహాయం, ఇతర సహాయ సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి సాధన చేసి మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మెదక్ జిల్లాలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వస్తున్నారని గంజి శ్రీనివాస్ అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవసరమైన సహకారం లభిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ సత్తా చాటే అవకాశం ఉందన్నారు.మెదక్ విద్యార్థులు పతకాలు సాధించడం గర్వకారణమని ఈ విజయాలు ఇక్కడితో ఆగకూడదన్నారు.రాష్ట్రం, దేశం దాటి ప్రపంచస్థాయిలో మెదక్ పేరు మార్మోగేలా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.ఐదు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి కళాశాల కీర్తిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారన్నారు.

**విజేతలను అభినందించిన కళాశాల అధ్యాపక బృందం**

విజేత లను కళాశాల ఆవరణలో కళాశాల ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధించడం అభినందనీయ మని అధ్యాపకులు పేర్కొంటున్నారు.విద్యార్థుల విజయాలకు అధ్యాపకులు, క్రీడా విభాగం అందిస్తున్న ప్రోత్సాహం ఎంతోదోహదపడు తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ గౌడ్, గేమ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ సుధారాణి, డాక్టర్ హరిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని పతక విజేతలను అభినందించారు.

# వెంకటాపురం మండల కేంద్రంలో పి ఆర్ టి యు. కార్యవర్గ సమావేశం

-నూతన కార్యవర్గం ఎన్నిక

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 30 : తెలంగాణ పత్రిక ::





వెంకటాపురం మండలం లోని శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన పి. ఆర్ టి యు కార్యవర్గ సమావేశంలో మండల శాఖ అధ్యక్షునిగా బి.శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శిగా కె వీరన్న. ని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగినది. ఈ కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులుగా ఎం సత్యనారాయణ, ఐ మాధవరావు, మహిళ అసోసియేట్ అధ్యక్షులుగా బి విజయ శ్రీ, జె సుజాత, ఉపాధ్యక్షులుగా కె విజయ్, ఏడుకొండలస్వామి మహిళా ఉపాధ్యక్షులుగా టి వెంకటరమణ, జె.కళ్యాణి కార్యదర్శులుగా ఐ రాజేశ్వరరావు, ఎల్ రమేషు మహిళా కార్యదర్శిగా సిహెచ్. షర్మిల ని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు యాకూబ్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి శ్రీరంగం. మరియు జిల్లా మాజీ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ. ఎన్నికల నిర్వహణ గాను వెంకటేశ్వర్లు.విచ్చేసి ఉన్నారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ సమస్యల పైన జిల్లా అధ్యక్షులు యాకూబ్ రెడ్డి. మాట్లాడుతూ పి. ఆర్ సి.నివేదికను వెంటనే తెప్పించి 50 శాతం తగ్గకుండా అమలు చేయాలని , సీపీస్. విధానాన్ని రద్దు చేయాలని, 317 జీవో ద్వారా వచ్చిన ఉపాధ్యాయులలో 190 జీవోను వెంటనే అమలు చేయాలని ప్రాథమిక పాఠశాలలో 19 లోపు ఉన్న విద్యార్థులలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

# సూరారం లో అంగన్వాడి కేంద్రశీ ప్రారంభోత్సవశీ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

చిన్నారుల విద్యాభ్యాసం కొరకు గ్రామ గ్రామాన అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వం నెలకొల్పాయని, దీనిలో భాగంగా బుధవారం మండల పరిధి సూరారం గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ డి ఎఫ్ సి వారి సహకారంతో అంగన్వాడి కేంద్రాన్ని రీ ఇన్నోవేషన్ చేయడం ప్రారంభించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రం- 1ను తెలంగాణ ప్రాజెక్ట్ లీడ్ అధినేత నీరజ్ దుబే తెలంగాణ సివిల్ప్రాజెక్టు లీడ్ సౌత్ అధినేత గౌతమ్ భార్గవ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌతం భాష కావ్య రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,రామయంపేటప్రాజెక్టు సిడిపిఓ స్వరూప రాణి, పాల్గొనగా, సూపర్వైజర్ అంజమ్మ సర్పంచ్ చిలుక నాగరాజు, ఉపసర్పంచ్ రాణబోయిన మల్లేశం పాల్గొన్నారు.

# గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో వన్డే సెమినార్ ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో 01అక్టోబర్ 2026న శాతవాహన యూనివర్సిటీ ఫిజికల్ సైన్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో 100 డేస్ ప్రోగ్రాంను అనుసరిస్తూ "వన్ డే సెమినార్ ఫిజిక్స్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ రీసెర్చ్ ఇండస్ట్రీ కెరీర్ స్కోప్" అనే విషయము నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట ఫిజికల్ సైన్స్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన వన్డే సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు ఇట్టి సెమినార్ కు వివిధ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్ అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు ఇట్టి వన్డే సెమినార్ కు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# మడక గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్30

ఓదెల మండలంలోని మడక గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పలువురు అధికారు పాల్గొని గ్రామ ప్రజలకు పౌర హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. అంటరానితనం, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల ప్రసాద్ మరియు గ్రామ జిపిఓ కార్యదర్శి హెడ్ కానిస్టేబుల్ కిషన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘ ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్



ఇల్లంతకుంట సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యంలో ఇల్లంతకుంట పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, దీనిపై బిఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ.. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో ఆపలేరని, ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు.

## పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యం

-సెవోత్తమ్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 సెప్టెంబర్

పౌరులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో సేవలు అందించడమే సేవోత్తమ్ కార్యక్రమం లక్ష్యం అని జిల్లా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సేవోత్తమ్ కార్యక్రమాన్ని లో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఉండి సూపరిండెంట్ స్థాయి వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సెవోత్తమ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు, సిబ్బందిలో సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సెవోత్తమ్ అనేది "సేవలో అత్యుత్తమత సాధించేందుకు రూపొందించిన కార్యక్రమమని, ఈ విధానంలో పౌరుల చార్టర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సేవల అందించే సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి మూడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. శిక్షణలో భాగంగా ప్రజలకు అందించే ప్రతి ప్రభుత్వ సేవకు సంబంధించి సేవా ప్రమాణాలను నిర్ధారించడం, నిర్ణీత కాలవ్యవధిలో సేవలను అందించడం, సేవల నాణ్యతను పర్యవేక్షించడం, ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం, ఫిర్యాదులను సమయానుకూలంగా పరిష్కరించడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ శంకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట శిక్షణతోనే సమర్థ పోలీస్ అధికారి

-క్రమశిక్షణ, నైతికత, నాయకత్వ లక్షణాలు కీలకం: డీజీపీ సీవీ ఆనంద్

-112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో ముఖాముఖి

తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 30) హైదరాబాద్ :

పోలీస్ అధికారుల వృత్తి జీవితానికి నాణ్యమైన శిక్షణే బలమైన పునాది అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో ఆయన సుమారు గంటన్నరపాటు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ నాయకత్వం, విధి నిర్వహణ, నైతికత, ప్రజలతో వ్యవహరించే విధానం తదితర అంశాలపై యువ అధికారులకు డీజీపీ దిశానిర్దేశం చేశారు. కేవలం పదవిలో ఉండటం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడవని, అందుకు ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని చెప్పారు. ధైర్యం, స్పష్టమైన దార్శనికత, సమగ్రత, నైతిక విలువలు, బృంద స్ఫూర్తి, నిష్పక్షపాత వైఖరి, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సాంకేతిక పరిజ్ఞానం, వినయం వంటి లక్షణాలు అధికారులకు అవసరమని పేర్కొన్నారు.

-చిన్న తప్పిదాలూ ప్రభావం చూపుతాయి

విధి నిర్వహణలో నైతిక విలువలకు యువ అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు. చిన్నపాటి తప్పిదాలు సైతం భవిష్యత్తులో అధికారుల ప్రతిష్ఠపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. చట్టాలపై పట్టు మాత్రమే సమర్థ పోలీస్ అధికారిగా తీర్చిదిద్దదని, దర్యాప్తు నైపుణ్యం, సాంకేతిక అవగాహన, మానవీయ దృక్పథం, శారీరక దృఢత్వం కూడా అవసరమని చెప్పారు. ప్రజలకు భద్రత కల్పించడం, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చూడటమే పోలీసింగ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి విశ్వాసాన్ని పొందాలని సూచించారు.

-శిక్షణలో ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలు

ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఆధ్వర్యంలో 10 నెలలపాటు కొనసాగుతున్న ప్రొఫెషనల్ కోర్సులో ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు



తెలిపారు. పోలీసు విధులు ఒత్తిడితో కూడుకున్నవైనందున శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి పోలీస్ అధికారి రోజూ కనీసం గంటసేపు క్రీడలు లేదా శారీరక వ్యాయామానికి కేటాయించాలని సూచించారు.

-క్రీడాకారులకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 (క్లస్టర్--సీ) విజేతలకు డీజీపీ సీవీ ఆనంద్ పతకాలు, బహుమతులు అందజేశారు. క్లస్టర్ విధానం ద్వారా మరింత మంది పోలీసు సిబ్బందికి క్రీడల్లో పాల్గొనే అవకాశం లభిస్తోందని తెలిపారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తామని వెల్లడించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

-బొమ్మలరామారం మండలంలో 1,609 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. బొమ్మలరామారం మండల పరిధిలో అర్హత పొందిన 1,609 కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రేషన్ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో కీలకమైన గుర్తింపు పత్రంగా



ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీర్ల అయిలయ్య వివరించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, అలాగే ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం



అండగా నిలుస్తోందని తెలిపారు.అదేవిధంగా పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు కొనసాగు తున్నాయని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతల విమర్శలు సరికాదు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం

తెలంగాణలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో ఉన్న పార్టీల నాయకులు కొంతమంది ఘాటుగా విమర్శిస్తూ ప్రెస్ నోట్లు పెడుతున్నారని, కానీ వారు 10 సంవత్సరాలు పాలించి ఏం చేశారో గుర్తుకు తెచ్చుకోలేకపోతున్నారని ఎక్స్ ఎంపీటీసీ బేతం రామకృష్ణ విమర్శించారు.బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. రైతులకు రుణమాఫీ చేయలేదు, నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదు, అర్హులైన వారికి రేషన్ కార్డు ఇవ్వలేదు, కొత్త పెన్షన్లు ఏడు సంవత్సరాల నుంచి ఆన్లైన్ చేసిన దాఖలాలు కూడా లేవు అని గుర్తు చేశారు.కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పది సంవత్సరాలు పాలించిన పాత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఎలా ఏలతాడో చూద్దామని అప్పుల మూటను నెత్తిన పెట్టినప్పటికీ, తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చినందుకు మన రాష్ట్రానికి ఉన్న ఆదాయాన్ని తెలివిగా సర్దుబాటు చేస్తూ పాలన చేస్తున్నారని అన్నారు.10 సంవత్సరాలు పాలించి చేసిన అప్పులకు ప్రతి నెల 6500 కోట్లు వడ్డీ కట్టుకుంటూ కూడా తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పథకం మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మెరుగైన విద్య ప్రభుత్వ హాస్పిటల్స్ కు గత ప్రభుత్వం కంటే మెరుగైన ఎక్విప్మెంట్స్, మెరుగైన వైద్యం, వైద్య సిబ్బందిని పెంచడం-రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్-రెండు లక్షల రుణమాఫీలాంటి బ్రహ్మాండమైన పాలన చేస్తుందని పేదవాడి దగ్గర నుంచి మొదలుకొని రైతన్న వరకు పదే పదే గొప్పగా తలుచుకుంటున్నారని అన్నారు. ఇలాంటి మంచి పాలనను పక్కన పెట్టి ప్రతిపక్ష నాయకులు ప్రజలను రెచ్చగొట్టే సందేశాలు ఇవ్వడం ఎంతవరకు సబబు కాదని ఆయన ప్రశ్నించారు. ఈ నాయకులు కాంగ్రెస్ ప్రభు త్వాన్ని

ఎక్స్ ఎంపీటీసీ బేతం రామకృష్ణ



ఎంత రెచ్చగొట్టినా తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని బేతం రామకృష్ణ పేర్కొన్నారు.

# బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-పెండింగ్ దస్త్రాలను గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 30 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించడంతో పాటు వివిధ రికార్డులు, దస్త్రాలు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయ రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ గంగ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్



గంగాధర్, ఎంపీడీవో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.